సప్తగిరి రియల్ ఎస్టేట్
సప్తగిరి శ్రీనిలయ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సంపుటి : 19 | సంచిక : 171 | వెల : 4 | శుక్రవారం 06 జూన్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## స్థానిక ఎన్నికలకు
# కేబినెట్ ఆమోదం




☛నెలాఖరులోగా లేదా జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణ ☛ఉద్యోగుల డిఎ తదితర డిమాండ్లపై సానుకూలత ☛ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి ☛కేబినేట్‌లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు



**హైదరాబాద్,జూన్5:** స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలైఓ ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం

వివరాలు 2లో

# తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

☛స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి ☛ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు ☛బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ




**బెంగళూరు, జూన్ 05:** చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వా లని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగ ళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకు న్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజే కోర్టుకు వివరించారు. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టేరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు- తెరిచారా? అని కోర్టు ప్రశ్నించింది. మొత్తం గేట్లు- తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని

వివరాలు 2లో



## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

- తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

**న్యూఢిల్లీ, జూన్ 05:** పోలీసుల టార్చర్ కారణం గా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాల ధారంగా తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు

వివరాలు 2లో

## 25 కోట్ల మందిని పేదరికం నుంచి
# బయటపడేశాం

● ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఏ కృషి ● ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, జూన్ 05:** పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయం సమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం,

వివరాలు 2లో

## మావోయిస్టులకు
# మరో భారీ ఎదురుదెబ్బ

● ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి
● నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం
● సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన



**రాయ్‌పూర్, జూన్ 05:** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు

వివరాలు 2లో

# నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

☛నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటెల
☛9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు హాజరు



**హైదరాబాద్,జూన్5:** తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవం తం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయ కులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచా రించేందుకు గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్‌కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూప కల్పన నుంచి ప్రారంభోత్సవం

వివరాలు 2లో




## ఫీజులు కట్టనందుకు ఇంత దాష్టీకమా..?

☛స్కూళ్లు పెట్టింది కేవలం ఫీజుల కోసమేనా..?
☛ఢిల్లీలోని ప్రైవేట్ స్కూలుకు హైకోర్టు చివాట్లు

**న్యూఢిల్లీ,జూన్5:** ఫీజులు రాబట్టుకునేందుకు విద్యార్థుల పట్ల దాష్టీకం ప్రదర్శించిన ఓ స్కూల్‌కు ఢిల్లీ హైకోర్టుగా గట్టిగా చివాట్లు పెట్టింది. స్కూళ్లు ఉన్నవి కేవలం ఫీజులు వసూలు చేయడానికే కాదని, విద్యాబుద్దులు కూడా నేర్పించాలని తెలిపింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది.

వివరాలు 2లో

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను
# పడేయడం దారుణం

☛వారికోసం అక్కడక్కడా ఊయలలుఏర్పాటు చేసే యోచన
☛మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం
☛మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి



**హైదరాబాద్,జూన్5:** త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నా యన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. ÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు నోటీ-సులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడ తామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు. విచారణ అనంతరం వెల్లడిస్తామని సమాధానం చెప్పారు.

## 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించా యి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధా ని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధ వారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లా డుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేం దుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభు త్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా..పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టా ల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ- ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ- కార్యకలాపాలు ప్రారంభిం చనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమి షన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారిం చనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటలను శుక్రవారం కమిషన్ ముందు హాజరు కానున్నారు. 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి.ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపుర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు- లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి -టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ-ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు- మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపుర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ-కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ- సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు- బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీ-సులు జారీ చేసింది.అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీ-సులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లు-గా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.

## మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వద్దు

- మాస్కులు ధరించే పరిస్థితి రావద్దన్న పొన్నం
- తార్నాక ఆర్టీసీ ఆస్పత్రికి పర్యావరణ అవార్డు

/హైదరాబాద్,జూన్5:మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని సంరక్షించుకోవాలని కోరారు. ఇదిలావుంటే తెలంగాను రోడ్డు రవాణ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు లభించింది. టీ-జీఎస్ ఆర్టీసీ తార్నక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు దక్కింది. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డు లభించింది. ప్రభుత్వఆస్పత్రుల కేటగిరిలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపులో ఆస్పత్రి చేసిన కృషికి గాను ఈ అవార్డు వచ్చింది. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సనత్ నగర్ టీ-బీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డును ఆస్పత్రి బృందానికి మంత్రి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డును టీ-జీఎస్‌ఆర్టీసీ ఆస్పత్రి బృందానికి ముఖ్యఅతిథిగా వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కొండా అందజేశారు. తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు లభించడం పట్ల ఆ సంస్థ ఎండీ సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడం తోపాటు-, పర్యావరణ పరిరక్షణ కొనసాగించేందుకు ప్రేరణ అని అన్నారు ఆస్పత్రిలో బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎలాస్టిక్ వేస్ట్ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందిగా చేస్తోన్న వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా సజ్జనార్ అభినందించారు.

## ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

- 57మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
- 12మంది అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు



/జోగులాంబ గద్వాల, జూన్5: గద్వాల జిల్లా రాజోలి మండలం, పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో 35 ఎకరాల్లో గాయత్రి ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన కేసులో 57 మంది రైతులపై కేసులు నమోదు చేశారు. అందులో 12 మంది రైతులను గురువారం రిమాండ్‌కు తరలించగా 40 మంది రైతులు పరారీలో ఉన్నారని, 5 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర 12 గ్రామాల రైతులు కంపెనీ నిర్మాణం చేపట్టే ప్రదేశంలో భారీ వాహనాలను, యంత్ర సామాగ్రిని, కూలీల పూరి గుడిసెలు, కంటైనర్లను తగులబెట్టి సుమారు రూ 40 లక్షల ఆస్తిని నష్టపరిచినట్లు- యజమాని మంజునాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికి 57 మందిపై కేసు నమోదు చేయగా 12 మందిని గురువారం అరెస్ట్ చేసి గద్వాల కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు.తెలంగాణ రాష్ట్రంలో నేటికి ఆంధ్ర పెత్తనం ఇంకా పోలేదనడానికి ఈ సంఘటనే నిదర్శనమని, పచ్చని పొలాలో చిత్తూరు జిల్లా మదనపల్లి టౌన్‌కు చెందిన కంపెనీ నిర్వాహకుడు మంజునాథ్ ఇథనాల్ కంపెనీ తెచ్చిన మంట 12 మంది గ్రామాల రైతులు పిల్ల, జల్ల, గూడు విడిసిన పక్షులా బతుకులు ఛిద్రమయ్యాయి. ఈ దుస్థితికి తెచ్చిన యజమానిపై గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఇథనాల్ కంపెనీ వద్దని పలుసార్లు జిల్లా కలెక్టర్‌కు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా మాపై, మా 12 గ్రామాల రైతులపై చిత్తశుద్ధి లేకుండా కంపెనీకి వత్తాసు పలికే అధికారులు, నాయకులపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ సంఘటనలో 40 మంది రైతులపై కేసులు నమోదు కాగా గురువారం గద్వాల

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు.1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

## ఫీజులు కట్టనందుకు ఇంత దాష్టీకమా..?

(మొదటి పేజీ తరువాయి)

ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లిదండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించ కూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం అని వ్యాఖ్యానించింది. డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువు తో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబం ధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

- హుటాహుటిన ఎఐజి ఆస్పత్రికి తరలింపు
- ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్ రావు



హైదరాబాద్,జూన్5: హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసు కున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు- సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే

## "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సైకిల్ ర్యాలీ





**వరంగల్ జూన్, 05** "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సైకిల్ ర్యాలీ ని వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్స్ బి.వి.నిర్మలా గీతాంబ, ఎ.పట్టాభి రామారావు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రధాన న్యాయమూర్తులు, అదనపు జిల్లా న్యాయమూర్తులు నారాయణ బాబు, బి.అపర్ణాదేవి, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే మరియు ఇతర న్యాయమూర్తులు, వరంగల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు సైక్లిస్ట్ తేజా రెడ్డి, కె.యం.సి.ఏ.జె.టీం (వావ్ వరంగల్) జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "పర్యావరణమును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఆరోగ్యకరమైన మరియు పచ్చని వాతావరణం మన భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. మొక్కలను కాపాడుకోవడంతో పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకున్నప్పుడు పర్యావరణ కాలుష్యాన్ని కొంతైనా నిర్మూలించుకోగలము. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు అందరం కలిసి నడువాలని కోరారు. అలాగే, పర్యావరణ ప్రాముఖ్యత గురించి, ప్రజలకు అవగాహన పెంచాలని ప్రధాన న్యాయమూర్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా పాల్గొన్న, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ కార్పొరేటర్ కందుల సతీష్ ఘనంగా సన్మానం



**5జూన్ న్యూస్ నైన్ గోదావరిఖని** 14వ డివిజన్ లక్ష్మీపురం లో బీరన్న మహంకాళి స్వామి మహోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించి సహకరించిన వారిని యాదవ కుల బాంధవులు ఆత్మీయ సన్మానం తో కందుల సతీష్ మాజీ కార్పొరేటర్ గారిని సత్కరించుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మెండ మహేందర్ యాదవ్ పెద్ద గొల్ల మెండ ఐలయ్య, సంఘం అధ్యక్షులు కేశవని శ్రీనివాస్ పెద్ద కురుమ కోర కొమురయ్య శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ మోతుకు సంజీవ్ ఇంకా ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు కందుల సతీష్ దబ్బటా మల్లేష్ సందవేనా శ్రీనివాస్ కేశవేనా వెంకటేష్ కేశవేనా రాకేష్ వేల్పుల అజయ్ యాదవ మరియు కురుమ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది


## ఆల్ ఇండియా ర్యాంకరుకు ఆర్థిక సహాయం!!

**జేఈఈ అడ్వాన్స్ విద్యారత్నకు కృష్ణవేణి వికాస్ చేయూత**
**20వేల రూపాయలు అందజేసిన కళాశాల చైర్మన్**
**నిరుపేద విద్యార్థులకు తోడ్పాటు అందించడమే లక్ష్యం**
**మోక్షిత్ ప్రతిభకు పేదరికం ఎట్టి పరిస్థితుల్లో అడ్డు కాకూడదు**
**చివరి శ్వాస వరకు ఎడ్యుకేషన్ సర్వీస్ అందిస్తా**
**కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్**
**డాక్టర్ జమున రవికుమార్ నాగండ్ల**



**5జూన్ న్యూస్ నైన్ గోదావరిఖని న్యూస్** ఆల్ ఇండియా ర్యాంకరుకు ఆర్థిక సహాయం అందజేసి మానవతా హృదయాన్ని చాటుకున్నారు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల. ఇటీవల విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కళాశాల విద్యార్థి రాచపల్లి మోక్షిత్ 2835వ ర్యాంకు సాధించిన నేపథ్యంలో పైచదువుల నిమిత్తం పేదరికం అడ్డు కాకూడదు అనే ఆలోచనతో 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చైర్మన్, ప్రిన్సిపల్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ... జేఈఈ అడ్వాన్స్ విద్యారత్నకు కృష్ణవేణి వికాస్ చేయూత అందించడం అదృష్టంగా, బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. టాపర్లు పేదరికం అనే ఇబ్బందితో పైచదువులకు ఎలాంటి ఆటంకం ఏర్పడకూడదు అనే ఉద్దేశ్యంతో ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. చివరి శ్వాస వరకు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల రూపంలో ఎడ్యుకేషన్ సర్వీస్ అందిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ %వీ%.వెంకన్న మరియు లెక్చరర్లు, జేఈఈ అడ్వాన్స్ 2025 ఆల్ ఇండియా ర్యాంకర్ మోక్షిత్ మాతృమూర్తి పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స




**5జూన్ న్యూస్ నైన్ గోదావరిఖని**
సింగరేణి ఏరియా హాస్పిటల్ లో డెలివరీ కోసం వచ్చిన ఓసీపీ త్రీ ఉద్యోగి సతీమణి రెండవ ప్రసవం కోసం ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. నార్మల్ డెలివరీ అయిన పేషెంట్ పండంటి బాబుకి జన్మనిచ్చారు, అయితే ఇక్కడే అసలు సమస్య తలెత్తింది, నార్మల్ డెలివరీలో బాబు బయటికి వచ్చాక మాయతోపాటు గర్భసంచి బయటికి వచ్చింది (యు ట్రైన్ ఇన్ వర్షన్), ఈ విధంగా రావడం అత్యంత ప్రమాదకరమైన ప్రాణాపాయ పరిస్థితి. దీంతో వెంటనే స్పందించిన సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఇందిరా వెంటనే ఆపరేషన్ థియేటర్ కి పేషెంట్ ని తరలించారు. ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ అంబికా పర్యవేక్షణలో సీనియర్ మత్తు వైద్యులు డాక్టర్ మద్దిలేటి సహాయంతో ఆ పేషెంట్ కి శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసి ఆ మహిళను ప్రాణాపాయం నుండి కాపాడడంలో కీలక పాత్ర పోషించారు,ఈ వైద్యంలో అనస్థీషియా డిపార్ట్మెంట్ వైద్యులు ముఖ్యంగా డాక్టర్ మద్దిలేటి చౌరవ ప్రశంసలు అందుకుంటుంది. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఇందిరా గారి వైద్యం మరియు అనుభవం భేష్ అనిపించుకుంది. దీంతో శభాష్ సింగరేణి డాక్టర్లు అనిపించుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ రామగుండం ఏరియా ఆసుపత్రి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ వనం మనం కార్యక్రమం

### మొక్కలే ప్రాణాధారం అన్న గడ్డి కృష్ణారెడ్డి



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్ )** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎ కొండూరు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో బుధవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఏపీఎన్ఆర్జిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనం మనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహితంలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం అవ్వాలని మానవ జీవితంలో మొక్కలు కూడా భాగస్వామ్యమేనని మొక్క లేనిదే మనుగడ లేదని ఆయన అన్నారు మొక్కలు నాటడం వల్ల పర్యావరణంలో సముతుల మార్పులు ఉంటాయని వర్షాలు మెండుగా పడతాయని వర్షాలు పడటం వల్ల పంటలు అత్యధికంగా పండుతాయని మొక్కలు వల్ల స్వచ్ఛమైన గాలి మానవాళికి అందుతుందని ఆయన అన్నారు మొక్కల్ని నాటడమే కాకుండా ప్రతి ఒక్కరు కూడా బాధ్యతాయుతంగా మొక్కల సంరక్షణను చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు సూరెడ్డి పిచ్చేశ్వర రావు వి.రామారావు ఎనర్జీ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలను గురువారం గోదావరిఖని పట్టణంలో ఘనంగా నిర్వహించారు.



**5జూన్ న్యూస్ నైన్ గోదావరిఖని** ఈ మేరకు గోదావరిఖని గాంధీ నగర్ లోని ఆశ్రమంలో కోలేటి సేవాదళ్ ఆధ్వర్యంలో యూత్ లీడర్ పల్లె రమేష్ కోలేటి దామోదర్ జన్మదినం సందర్భంగా పిల్లలతో కలిసి కేక్ కట్ చేయించారు. అనంతరం పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పల్లె రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాల పాటు పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ గా రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్ లను ఆధునికరించడం జరిగిందని అన్నారు. కోలేటి దామోదర్ ఇంకా ఉన్నత పదవులను చేపట్టి ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని, నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోలేటి సేవాదళ్ సభ్యులు పాణి, శ్రీమాన్, చందర్, నిఖిల్, సుమన్,చోటు, కార్తీక్,చరణ్, సిద్దు, రాంబాబు,ప్రకాష్ పాల్గొన్నారు.

## మిడిల్ క్లాస్.. ఉద్యోగలపై ఏఐ పిడుగు

**జనరేషన్ 'జెడ్' సంప్రదాయ ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం**
**ఐదు రంగాల్లో కొలువులను ఆక్రమిస్తున్న కృత్రిమ మేధ**
**సవాళ్లను అర్థం చేసుకోవడం ముఖ్యమని నిపుణుల సూచన**



**న్యూఢిల్లీ:** ఉద్యోగ మార్కెట్‌ను వేగంగా మార్చేస్తున్న కృత్రిమ మేధ (ఏఐ-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) నుంచి జనరేషన్ జెడ్ ఊహించని సవాళ్లను ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా మధ్యతరగతి యువత కెరీర్‌కు ఎంతగానో దోహదం చేసే సంప్రదాయ అరంగేట్ర స్థాయి (ఎంట్రీ లెవల్) ఉద్యోగాలపై ఏఐ పిడుగు వేసింది. ఏఐ వ్యవస్థలు ప్రాథమిక స్థాయి విధులను వేగంగా, మానవ కార్మికుల కంటే తక్కువ ఖర్చుతో చేస్తుండటంతో నవతరానికి ఉద్యోగాలు దొరకడమే సవాల్‌గా మారుతున్నది.నైపుణ్యాభివృద్ధికి, పని ప్రదేశంలో నలుగురితో కలివిడిగా ఉండే అవకాశానికి, కెరీర్ నెట్‌వర్కింగ్ లాంటి కీలక అవకాశాలను అందించే సంప్రదాయ ఉద్యోగాలను ఏఐ భర్తీ చేస్తున్నది. దీంతో యువ ప్రొఫెషనల్స్ తాము ఎంచుకున్న రంగాల్లో ముందుకు సాగడానికి సరైన దారిని ఏర్పరుచుకోలేకపోతున్నారు. మధ్య తరగతి యువతరం ఎక్కువగా ఉద్యోగాలు చేసే అయిదు ప్రధాన రంగాల్లో వారి ఉద్యోగ అవకాశాలను కృత్రిమ మేధ గండికొడుతున్నది.ఏయే రంగాలపై ఏఐ ప్రభావం పడుతుందంటే..

1.టెక్/సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో కోడింగ్ ఉద్యోగాలు మాయం సాధారణంగా జూనియర్ డెవలపర్స్ హ్యాండిల్ చేసే కోడింగ్ పనులు ఇప్పుడు ఏఐ చక్కబెట్టేస్తున్నది. గిట్‌హబ్, కోపైలట్ కోడ్ జనరేటింగ్ మోడల్స్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చాయి. ఏఐ టూల్స్ ఇప్పుడు కోడింగ్ పనులను అనుభవం లేని ప్రోగ్రామర్లు చేసే తప్పుల కన్నా తక్కువ తప్పులతో వేగంగా చేస్తున్నాయి. దీంతో కంపెనీలు ఏఐ టూల్స్‌తో కోడింగ్ రాయిస్తున్నాయి. 2.తగ్గుతున్న న్యాయ సేవలు, జూనియర్ రిసెర్చ్, క్లరికల్ సేవలు ఎవిసోర్ట్, లెక్సిస్‌నెక్సిస్, కేస్‌టెక్స్ట్ లాంటి ఏఐ టూల్స్ వల్ల న్యాయ రంగంలోని జూనియర్ ప్రొఫెషనల్స్ సవాళ్లను ఎదుర్కొంటున్నారు. దస్త్రాల సమీక్ష, న్యాయ పరిశోధన, కాంట్రాక్టుల విశ్లేషణ లాంటి పనులను ఏఐ బాగానే చేస్తున్నది. గోల్డ్‌మన్ శాక్స్ అంచనా ప్రకారం 2023 నాటికే 44 శాతం న్యాయ రంగ పనులు ఆటోమేటెడ్ అవుతాయి. దీని ప్రభావం పారా లీగల్, జూనియర్ అసోసియేట్స్ పైన పడింది. ఏఐ ప్రభావం వల్ల జూనియర్ లీగల్ తోడ్పడతాయి. అయితే ఎయిర్‌పోర్టుల్లో స్వీయ తనిఖీ టెర్మినల్స్ లాంటివి పుట్టుకు రావడం ఈ రంగంలో వస్తున్న మార్పులను సూచిస్తున్నాయి. రొటిన్‌గా ఉండే విచారణలకు ఏఐ చాట్ బాట్స్, ఆటోమేటెడ్ రెస్పాన్స్ సిస్టమ్స్ సమర్థంగా సమాధానాలు చెప్తున్నాయి. ప్రాథమిక లావాదేవీలను అవి పూర్తి చేసి క్లిష్టమైన సమస్యలను మానవ రిప్రజెంటేటివ్స్‌లకు పంపిస్తుండటంతో మొత్తంగా కస్టమర్ సర్వీస్ ఉద్యోగాల అవసరం తగ్గుతున్నది. 4.మార్కెటింగ్, కంటెంట్ క్రియేటింగ్‌లో జూనియర్ స్థానాల ఆక్రమణప్రాథమిక మార్కెటింగ్ మెటీరియల్, గ్రాఫిక్ డిజైన్స్, సోషల్ మీడియా కంటెంట్‌ను ఏఐ టూల్స్ తయారు చేయగలుగుతున్నాయి. దీంతో ఈ రంగంలో జూనియర్-లెవల్ ఉద్యోగుల కొలువులకు ఎసరు వచ్చింది. దీంతో వారికి ప్రత్యక్ష పని అనుభవం, రియల్ క్లయింట్స్, క్యాంపెయిన్ల అనుభవం దక్కడం లేదు. 5.అడ్మినిస్ట్రేటివ్, ఆఫీస్ సపోర్ట్ కొలువుల్లో ఏఐ అరంగేట్రంఈ రంగంలోని ఉద్యోగాలు కీలకమైన 'లాంచ్ ప్యాడ్' లాంటివి. ఇవి తాజా పట్టభద్రులకు వివిధ పరిశ్రమల్లో ప్రొఫెషనల్ నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడతాయి. అయితే ఏఐ డాటా ఎంట్రీ, షెడ్యూలింగ్, జనరల్ ఆఫీస్ అసిస్టెన్స్ ఆటోమేషన్ లాంటి ఏఐ ఉపకరణాలు మధ్యతరగతి యువతకు అవసరమైన పునాది స్థాయి కెరీర్ అవకాశాలను తొలగిస్తున్నాయి. ఈ రంగంలో మనుషుల కన్నా ఏఐ సమర్థంగా విధులను నిర్వహిస్తుందని చాలా మంది ఉద్యోగులను నియమించుకొనే మేనేజర్లు భావిస్తున్నారని తాజా సర్వే ఒకటి తెలిపింది. కొత్త ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగులుగా నియమించుకోవడంతో అయ్యే ఖర్చుతో పోలిస్తే తక్కువ ఖర్చుతో ఏఐతో పనులు జరిగిపోతుండటమే ఇందుకు కారణం. దీంతో యువ ప్రొఫెషనల్స్ కమ్యూనికేషన్ స్కిల్స్ లాంటివి మెరుగుపరుచుకోలేకపోతున్నారు.

## పంతగాని వారి కుమార్తెకు పిల్లి వారి కుమారుడు కి నిశ్చయ తాభుల వేడుక



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలం విస్సన్నపేట గ్రామ నివాసి ప్రముఖ ఉపాధ్యాయులు పంతగాని వీరకోటి మాస్టారు శోభాలత (ప్రధానోపాధ్యయులు)గార్ల ప్రథమ పుత్రిక శ్రీ తేజ కు పిల్లి రాజేష్ వనజాక్షి (యంపిపి)ల ప్రథమ పుత్రుడు లలిత కుమార్ ల నిశ్చయ తాభుల కార్యక్రమ వేడుక స్థానిక కమ్మ కళ్యాణ వేదికలో ఘనముగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిన్నారులను ఆశీర్వదించిన ప్రముఖ కుటుంబ సభ్యులు మేడా రాజశేఖర్ దివ్య దంపతులు,మధుబాబు నవ్య దంపతులు,మేడా కమలాకర్(ప్రముఖ పాత్రికేయులు)మరియు వివిధ హోదాలలోని ప్రముఖులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొనిచిన్నారులను ఆశీర్వదించటం జరిగింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పర్యావరణ పరిరక్షణ మన భవిష్యత్తుకు భద్రత డాక్టర్ హిప్నోపద్మాకమలాకర్




**కవాడిగూడ, జూన్ 5 :** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతతో పాటు మన భవిష్యత్తుకు భద్రత అని కౌన్సిలింగ్ సైకోథెరఫిస్ట్ డాక్టర్ హిప్నోపద్మాకమలాకర్ అన్నారు. మహావీర్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ శాఖ, నవభారత్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఇందిరాపార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్న సందేశాన్ని ఇస్తూ పర్యావరణ పరిరక్షన కోసం కాటన్ సంచులు, మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హిప్నోపద్మాకమలాకర్ మాట్లాడుతూ.. అవసరాని కన్నా ప్లాస్టిక్‌ను ఎక్కువగా వాడుతుండటంతో సముద్రాలకు, భూమిపై ఉండే మనుషులకు, మూగజీవాలకు ముప్పుగా మారుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకం పట్ల ఎవరికి వారు పునఃపరిశీలించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మొక్కలను నాటాలని చెట్లను పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించాలని చెప్పారు. నీటిని వృధా చేయకుండా వర్షపు నీటిని నిలువచేసుకోవాలని సూచించారు. విద్యుత్ వినియోగాన్ని సైతం తగ్గించి సౌరశక్తికి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో పర్యావరణ విద్యను ప్రోత్సహించాలని పిల్లల్లో ప్రకృతిపై ప్రేమను పెంపొందించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చైతన్యదాయకమైన అడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వాలంటీర్లు, యువకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.70 లక్షల పరిహారం ఇస్తేనే కొడంగల్‌కు భూములిస్తాం..

# సంతకాలకు రెండు గ్రామాల రైతుల నిరాకరణ

**మక్తల్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ( పథకం నిర్మాణంలో భూములు కోల్పోతున్న కాట్రేపల్లి( ఎర్నాగానిపల్లి( రైతులు అధికారుల ఎదుట సంతకాలను నిరాకరించారు. ఎకరాకు రూ.70 లక్షల పరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తేనే భూములిస్తామని మరోమారు స్పష్టం చేయడంతో ఆర్డీవో రాంచంద్రనాయక్, రెవెన్యూ అధికారులు వెనుదిరిగారు. గురువారం మక్తల్ మండలం కాట్రేపల్లి గ్రామంలో నారాయణపేట ఆర్డీవో రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా రైతులందరికీ పరిహారం అందిస్తామని, రైతులు భూసేకరణ సర్వేకు సహకరించి,



ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అయితే రైతులు ససేమిరా అన్నారు ప్రభుత్వం కాట్రేపల్లి గ్రామాన్ని ఆర్ఆర్ సెంటర్‌గా ప్రకటించి, ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 70 లక్షల పరిహారం , ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించాలని రైతులు డిమా ండ్ చేశారు. దీంతో అధికారులు సమా వేశాన్ని ముగించి ఎర్నాగానిపల్లి గ్రామంలో ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఇక్కడి రైతులు సైతం రూ. 50 లక్షల నుంచి రూ. 70 లక్షలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్, నేటి పరిధాల శాఖ అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అడుగంటుతున్న సాగర్ జలాలు



**నందికొండ, జూన్ 05 :** నాగార్జునసాగర్ జలాశయంలో నీరు రోజురోజుకు అడుగంటుతూ డేడ్ స్టోరేజ్ 510 అడుగులకు చేరువైంది. గతేడాది ఆగస్టు నెలలోనే రిజర్వాయర్‌లోకి నీరు పుష్కలంగా రావడంతో క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల చేపట్టి 4 నెలల పాటు 612 టీఎంసీల నీటిని దిగువకు వృథాగా విడుదల చేశారు. రిజర్వాయర్‌లో పుష్కలంగా వచ్చి చేరిన నీటిని పొదుపుగా వాడుకోవడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం కావడంతో యాసంగి సీజన్‌లో పంటలకు నీరు అందించలేని పరిస్థితి తలెత్తింది. నాగార్జునసాగర్ రిజర్వాయర్ ప్రస్తుతం నీటి మట్టం 511.60 (134.4032 టీఎంసీలు). డేడ్ స్టోరేజ్ 510 అడుగులకు కేవలం అడుగన్నర (2.7342 టీఎంసీలు) మాత్రమే ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నీటిని పొదుపుగా వాడి రెండు పంటలకు నీరు అందించింది. దీంతో ఎన్నడూ నీటి నిల్వలు కనిష్ట స్థాయిలో పడిపోలేదు. ప్రతి ఏటా రెండు పంటలకు పుష్కలంగా నీరు అందించింది. గత ఐదేండ్లలో మే 5వ తేదీ నాటికి కృష్ణా నదిలో నీటి నిల్వలు2020లో 531.20 ( 170.4984 టీఎంసీలు)2021లో 533.00 ( 174.0610 టీఎంసీలు)2022లో 535.50 ( 179.0830 టీఎంసీలు )2023లో 520.50 (150.1900) టీఎంసీలుగా బీఆర్ఎస్ పాలనలో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సన్నర కాలంలో మే 5 తేదీ నాటికి2024లో 504.60 ( 122.6854 టీఎంసీలు)2025లో 511.60 ( 134.4032 టీఎంసీల) లతో డ్యామ్ నీరు డెడ్ స్టోరేజ్‌కి చేరువైంది. కృష్ణా నదిలో నీటి నిల్వలు తక్కువగా ఉండడంతో తాగునీటి అవసరాల కోసం తెలంగాణకు 10 టీఎంసీలు, ఆంధ్రాకు 4 టీఎంసీల నీటిని కేఆర్ఎంబీ నిర్ణయించింది. కృష్ణనదిలో నీటిమట్టం 505 అడుగుల వరకు వాడుకోవచ్చునని తెలిపింది. కృష్ణ నది డేడ్ స్టోరేజ్ 510 అడుగులు కాగ దాని కంటే ఇంకా 5 అడుగులు దిగువకు నీటిని వాడుకునేలా కేఆర్ఎంబీ నిర్ణయం వెల్లడించింది. సీజన్‌లో కృష్ణా నదిలోకి సకాలంలో నీరు రాకపోతే ఈ ఏడాది ఎడమ కాల్వ కింద పంటల సాగు ప్రశ్నార్ధకం కానుంది. 510 కంటే నీటి మట్టం దిగువకు పోతే ఎడమ కాల్వకు త్రాగు, సాగుకు నీరు విడుదల చేయడానికి వీలు ఉండదు. ఇకనైన అధికార యంత్రాగం స్పందించి కృష్ణానదిలో నీటిని త్రాగునీటి అవసరాల సాకుతో ఆంధ్రాకు తరలించుకపోకుండా చర్యలు తీసుకోవాలని, కృష్ణానదిలో నీరు డెడ్ స్టోరేజ్ కంటె దిగువకు పోకుండా చూడాలని ఎడమ కాల్వ ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# రైతు మహెూత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

**హుస్నాబాద్ టౌన్ జూన్ 5:** ఈనెల 6 తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగే రైతు మావోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం పరిశీలించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తున్న కిసాన్ మేళాలో జరుగుతున్న ఏర్పాట్ల తీరుపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు మహెూత్సవ ప్రారంభ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి దాదాపు 6000 మంది రైతులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు, రైతులను కార్యక్రమానికి తీసుకురావడానికి



ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా బస్సులను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. నూతన విత్తనాలు వ్యవసాయ పనిముట్లు తోపాటు పలు అంశాలను రైతులకు వివరించేందుకు శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు జిల్లా కలెక్టర్ మన చౌదరి చెప్పారు. మూడు రోజులపాటు జరిగే రైతు మహెూత్సవానికి హాజరవుతున్న రైతుల కోసం భోజన వసతి మంచినీటి వసతితో పాటు మొబైల్ వాష్ రూమ్స్‌ను సగం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్డిఓ రామమూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఏసీపీ సదానందం పాల్గొన్నారు.

# బెంగళూరు తొక్కిసలాట.. మృతులు వీళ్లే

**బెంగళూరు** 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు కోసం ఏర్పాటు చేసిన విజయోత్సవ కార్యక్రమం తీవ్ర విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల చోటు చేసుకున్న తొక్కిసలాటలో 11 మంది మరణించారు. అయితే, ఈ దుర్ఘటనలో మరణించిన వారి వివరాలను అధికారులు తాజాగా వెల్లడించారు. మరణించిన వారంతా 40 ఏళ్లలోపు వారే కావడం గమనార్హం. 13 ఏళ్ల బాలిక, ముగ్గురు టీనేజర్లు, 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు గల వారు ఆరుగురు ఉన్నారు. మృతులను దివ్యాన్షి (13), దొరేషా (32), భూమిక్ (20), సహానా (25), అక్షత (27), మనోజ్ (33), శ్రవణ్ (20), దేవి (29), శివలింగ (17), చిన్మయి (19), ప్రజ్వల్ (20)గా గుర్తించారు. పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదాంతమైంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట () జరిగి 11 మంది మరణించారు. సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ స్థాయిలో క్రికెట్ అభిమానులు తరలివచ్చారు. పాసులు, టికెట్లు ఉన్న వారినే లోపలకు అనుమతించాల్సి ఉన్నప్పటికీ తమ ఆర్‌సీబీ హీరోలను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో స్టేడియం ప్రాంగణం ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది.



# సాకేత్ కోర్టులో ఖైదీ దారుణ హత్య



**ఢిల్లీ** లో దారుణ ఘటన చోటు చేసుకుంది. సాకేత్ కోర్టు ఓ ఖైదీని సహచర ఖైదీలు దారుణంగా హత్య చేశారు. విచారణ కోసం తీహార్ జైలు నుంచి ఖైదీలను పోలీసులు కోర్టుకు తీసుకొచ్చారు. అక్కడ లాకప్‌లో రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ ఘర్షణలో ఇద్దరు ఖైదీలు తోటి ఖైదీపై దాడి చేసి గొంతుకోశారు. లాకప్‌లోపల రెండు గ్రూపుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘర్షణలో అమన్ అనే ఖైదీ తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. అధికారులు వెంటనే అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అక్కడ మరణించినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను విచారిస్తున్నారు

# సీపీఐ 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి తొట్ల ప్రభాకర్‌గౌడ్



**నూతనకల్, జూన్ 05 :** ఈ నెల 8న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే సీపీఐ జిల్లా నాల్గొవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నూతనకల్ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకం ్గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాసభలకు సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్ హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఈ మహాసభకు కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు




**కొండపాక (కుకునూర్‌పల్లి), జూన్ 5 :** ద్విచక్ర వాహనం పై వెళ్లున్న పోలీస్ కానిస్టేబుల్‌ను గుర్తు తెలియని కారు వెనక నుంచి ఢీ కొట్టడంతో తీవ్రమైన గాయాలైన సంఘటన కొండపాక మండలం దుద్దెడ గ్రామ శివారులోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట గురువారం చోటు చేసుకుంది. కోహెడ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వేణు గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి వచ్చి తిరిగి సిద్దిపేటకు వెళ్లున్న క్రమంలో కమిషనర్ ఆఫీస్ బయటకు రాగానే తన వెనుకాలే వచ్చిన కారు వెనక నుంచి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో కానిస్టేబుల్ రోడ్డు పై పడిపోయాడు. ప్రమాద అనంతరం కారు డ్రైవర్ తన కారును ఆపకుండా బైక్‌ను 100 మీటర్ల దూరం వరకు ఈడ్చుకెళ్లి రోస్ రెస్టారెంట్ వద్ద వదిలి వెళ్లి పోయింది. 108 వాహనంలో క్షతగాత్రుడిని సిద్దిపేట ఏరియా దవాఖానకు తరలించారు.

# హైకోర్టులో ఊరట.. శర్మిష్టకు తాత్కాలిక బెయిల్



**కోల్‌కతా:** సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, న్యాయ విద్య విద్యార్థిని శర్మిష్ట పనోలికి కోల్‌కతా హైకోర్టులో ఊరట లభించింది. ఆమెకు తాత్కాలిక బెయిల్ మంజూరీ చేశారు. వివాదాస్పద వీడియోను పోస్టు చేసిన నేపథ్యంలో ఆమెను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కోల్‌కతా పోలీసులు గురుగ్రామ్‌లో ఆమెను అరెస్టు చేశారు. వజాహత్ ఖాన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆమెను అదుపులోకి తీసుకున్నారు. మత ఘర్షణలు రేకెత్తించేలా పనోలీ తన వీడియోలో కామెంట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్‌పై బాలీవుడ్ ముస్లిం నటులను ఉద్దేశిస్తూ శర్మిష్ట తన వీడియోలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బెయిల్ కోసం పదివేల పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. భావస్వేచ్ఛ, మత సామరస్యం లాంటి అంశాలపై చర్చ జరిగింది. శర్మిష్ట తన వీడియోను డిలీట్ చేసి క్షమాపణలు చెప్పింది. కానీ ఆమెపై విమర్శలు ఆగలేదు. రాజకీయంగా విమర్శలు వస్తున్నాయి. జూన్ 13వ తేదీ వరకు జుడిషియల్ కస్టడీలోకి ఆమెను తీసుకున్నారు. బెంగాల్‌లో ఆమెపై పలు చోట్ల నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయినట్లు ఆమె తరపున లాయర్ పేర్కొన్నారు.

# సాగులో సాంకేతికతతో అధిక దిగుబడులు : సీహెచ్ పద్మావతి



**మోతె, జూన్ 05 :** పంటల సాగులో సాంకేతికతను వినిగిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని వరి పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ పద్మావతి తెలిపారు. గురువారం మోతే మండలం సర్వారం గ్రామంలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా వరిని ఆశించు చీడపీడల గురించి, పాటించాల్సిన సమగ్ర సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. కేవీకే గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ హెడ్ ఇన్‌చార్జి డి.నరేశ్ మాట్లాడుతూ.. వివిధ రకాల జీవన ఎరువుల వాడకం వల్ల రైతులకు యోజన గురించి వివరించారు. ఇఫ్కో నుంచి వచ్చిన ఫీల్డ్ స్టాఫ్ శరత్ నానో యూరియా, నానో డీఏపీ గురించి రైతులకు అవగాహన కల్పిచారు. కేవీకే శాస్త్రీయ సహాయకుడు జి.సంతోష్ పత్తి, మిర్చి పంటల్లో అధిక దిగుబడికి చేపట్టాల్సిన పద్ధతులను వివరించారు. మండల వ్యవసాయ అధికారి అరుణ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలని రైతులకు వివరించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఝాన్సీరాణి, రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ విధ్వంసం ఆగేదెప్పుడు?

ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా....ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శత్రువుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కొతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరిక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులును మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో



చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం.

నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. ఇటీవల ఆర్థిక నగరం ముంబయి ముంపునకు గురైంది. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణంగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని

# నీతి ఆయోగ్ చర్చల ప్రభావం ఎంత?




## ఏటా మొక్కుబడిగా సమావేశాలు
## సిఎంల అభ్యర్థనలపై చర్యలు శూన్యం

**న్యూఢిల్లీ,జూన్5:** ప్రధానమంత్రి మోడీ సమక్షంలో... ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ భేటీలో పలు అంశాలపై చర్చ జరగడం అటుంచితే..పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కాలేదు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చక్కగా ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం అన్నది ఉమ్మడిగా నిర్ణయించి ముందుకు సాగాల్సి ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించడం లేదు. నీతి ఆయోగ్‌లోనూ ప్రధాని ప్రసంగానికే పెద్దపీట వేస్తున్నారు. హాజరైన సిఎంలు ప్రస్తావించిన అంశాలపై చర్చించడం లేదా, తదుపరి చర్యలు కానరావడం లేదు. మొత్తంగా దేశంలో కేంద్రంలో ఏ పార్టీ అధికారం లో ఉన్నా సమావేశాలు, చర్చలు అన్నవి తూతూ మంత్రంగా సాగుతున్నాయి. సమావేశాలు, చర్చలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా సాగుతున్నాయి. అనేక సందర్భాల్లో నీతి ఆయోగ్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ సమస్యలపై నేరుగానే ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల సమస్యలను దేశం దృష్టికి తీసుకెళ్లారు. అయినా లాభం లేకపోవడంతో ఇక సమావేశాలకు హాజరు కావడం దండగ అన్న భావనలో ఉన్నారు. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ పదకొండేదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్ధతిలోనే సాగుతోంది. నీతి ఆయోగ్ లక్ష్యాలను విస్మరించారు. ఇక్కడ జరిగే చర్చలకు పెద్దగా ప్రాధాన్యం ఉండడం లేదు. ఇదే విషయాన్ని పలువురు సిఎంలు నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు.

అంతెందుకు ఒకే పన్ను విధానం అంటూ తీసుకుని వచ్చిన జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అది చూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించు కోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. ప్రజలు అనేక సందర్భాల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవ డానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. నగదు ఉపసంహరణపై ఎన్నో ఆంక్షలు పెట్టారు. ఇలాంటి వాటి వల్ల ప్రజలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇవన్నీ నీతి ఆయోగ్‌లో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చకు అవకాశం ఉండడం లేదు. మొత్తంగా పాలకులకు అధికారమే తప్ప ప్రజలు కనబడడం లేదు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించ డంలో శ్రద్ధ చూపడం లేదు.రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విసలాలకు ఖర్చు చేసుకుంటున్నారు. ఉమ్మడి ఎపి విడివడ్డ తరవాత జరిగిన ఆర్థిక విధ్వంసమే ఇందుకు కారణం. అభివృద్ధి పేరుతో చేసిన అప్పులకు నేతలను బాధ్యులుగా చేస్తే మంచిది. రాజ్యాంగం ఏ మేరకు ఎంతవరకు అమలు సాధించామన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమ న్యాయం అందుతుందా అన్నది చూడాలి. నేలవిడిచి సాము చేసే విధంగా దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా దావోస్ లాంటి వేదికలపై పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీసస్తుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని గుర్తించాలి. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాసవస్తువుగా మారింది. ఇలాంటి అసమనాతలను రూపుమాపేందుకు పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయడం లేదు. ఈ రంగాలకు కేటాయింపులు పెరగడం లేదు. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ కూడా ఇంకా దారిద్య్రం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి.వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేస్తూ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఉమ్మడిగా ముందుకు సాగాల్సి ఉంది.

# ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి

## •రైతులకు అండగా రేవంత్ సర్కార్



**కామారెడ్డి,జూన్5:** ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వం సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాన అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు దేశానికి ఆదర్శమని, ఇతర రాష్ట్రాల వారు తెలంగాణను ఆధ్యయనం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో అందిస్తున్న పథకాలు, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎందుకు లేవో సమాధానం చెప్పాలన్నారు. గాలి మాటలు చెప్పే వారికి గట్టి సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజలు ఆలోచించి.. మంచి పనిచేసే వారికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో నీటి, కరెంట్ కొరత లేదని స్పష్టం చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదని, రైతు పంట పండిస్తేనే కడుపునిండా తిని బతుకుతామని, అలాంటి రైతును కాపాడుకోవాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని షబ్బీర్ అలీ అన్నారు. సాగునీరు, ఉచిత కరెంటు, పంట పెట్టుబడి సాయం, ధాన్యం కొనుగోలు కేంద్రాలతో మద్దతు ధర అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమని, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ వివరించారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారని రైతులను బతికించాలనే ఉద్దేశంతో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకున్నారని కొనియాడారు.

# పర్యావరణహితంగా హైదరాబాద్

## •ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం



**హైదరాబాద్,జూన్5:** హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారాలన్న తపనతో సిఎంరేవంత్ అనేక చర్యలు తీసుకుంటున్నారని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మూసీ సుందరీకరణ ఇందులో భాగమేనని అన్నారు. హైదరాబాద్ ఖ్యాతిని పెంచడంతో పాటు, అందమైన నగరంగా తీర్చిదిద్దడం కూడా తమ లక్ష్యంగా ఉందని అన్నారు. ప్రపంచపర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ, నగర పరిశుభ్రతకు ప్రజలుకూడా తోడ్పాటును ఇవ్వాలన్నారు. మననగరాన్ని మనమే మంచిచేసుకోవాలన్న లక్ష్యం రావాలన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏమీ చేయలేమని అన్నారు. ప్రజలు ఇది తమ నగరం అని గుర్తించి ముందుకు సాగాలన్నారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందడానికి జరగాల్సిన పని చాలా ఉంది. సాగునీరు, తాగునీరు, అటవీ సంపద, పట్టణాభివృద్ధి, పరిశ్రమల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దేశంలోనే హైదరాబాద్ ఉత్తమ నగరంగా ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇతర నగరాలతో పోల్చితే హైదరాబాద్ బాగానే ఉంది. ప్రపంచంతో పోల్చితే విశ్వనగరం కావాలంటే అనేక చర్య తీసుకోవాల్సి ఉందన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆటోను ఢీకొన్న కారు..
## ఇద్దరు వ్యవసాయ కూలీలు మృతి




**అమరావతి :** ఏపీలోని నెల్లూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యవసాయ కూలీలు దుర్మరణం చెందారు. ఆత్మకూరు మండలం ఏఎస్ పేట అడ్డరోడ్డు వద్ద వేగంగా వచ్చిన కారు, వెంకటరావుపల్లి తెల్లపాడుకు పొగాకు గ్రేడింగ్‌కు వెళ్తున్న కూలీలు ఆటో ను ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. మరో ఏడుగురికి గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్త పరిచారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు..
## మావోయిస్టు మృతి



**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో మళ్లీ తుపాకులు గర్జించాయి. బుల్లెట్ల వర్షం కురిసింది. మావోయిస్టు కీలక నేత హిడ్మా లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. నేషనల్ పార్కు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరు వర్గాల మధ్య భీకరమైన కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టుల కోసం బలగాలు కూంబింగ్ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా
## మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే అంజన్న



**షాద్‌నగర్ :** బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అండగా నిలిచారు. సౌదీలో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త విస్లావత్ బాబ్య మృతదేహాన్ని స్వగ్రామానికి తెచ్చేందుకు కేటీఆర్, అంజయ్య యాదవ్ అన్ని తామై చూసుకున్నారు. నిన్న అర్ధరాత్రి హేమ్లా నాయక్ తండాకు మృతదేహాన్ని తీసుకొచ్చారు. విస్లావత్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు బోరున విలపించారు.గత నెల 27న సౌదీలో బీఆర్ఎస్ కార్యకర్త విస్లావత్ బాబ్య మృతి చెందారు. మృతి విషయం తెలిసిన వెంటనే విదేశాంగ శాఖ అధికారులతో కేటీఆర్ మాట్లాడారు. గత వారం రోజులుగా మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించేందుకు అంజయ్య యాదవ్ చేసిన కృషిని ఎప్పటికీ మరిచిపోమని కుటుంబ సభ్యులు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత చెప్యాల రాజేశ్వర్ రావు



**కొండపాక (కుకునూర్‌పల్లి), జూన్ 5 :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత అని సిద్దిపేట జిల్లా హరిత సేన ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్ రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లిలో గురువారం హరితసేన ఆధ్వర్యంలో పాఠశాల అవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్లే పర్యావరణ పరిరక్షణ జరుతుందన్నారు. నాటిన మొక్కలను ప్రజలు సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ అనిల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బాలచందర్ గౌడ్, భాస్కర్, కనక సేన, నందు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వియత్నాంలో కాగజ్‌నగర్ యువకుడు మృతి

**ఆదిలాబాద్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని మార్కెట్ ఏరియాకు చెందిన అర్షిద్ అశ్రిత్(21) బుధవారం వియత్నాం దేశంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. మార్కెట్ ఏరియాలో బట్టల దుకాణం నిర్వహిస్తున్న అర్జున్‌కు ఇద్దరు పిల్లలు. పెద్ద కుమారుడు వియత్నాంలో ఎంబీబీఎస్ సెకండియర్ చదువుతున్నాడు. కాగజ్‌నగర్ పట్టణంలోని మార్కెట్ ఏరియాకు చెందిన అర్షిద్ అశ్రిత్(21) బుధవారం వియత్నాం దేశంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు.వియత్నాంలోని తన ఇంటి నుంచి స్నేహితుడితో కలిసి 150 సీసీ బైక్‌పై వెళ్తుండగా అదుపుతప్పి గోడను ఢీకొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అశ్రిత్ స్నేహితుడికి తీవ్ర గాయాలయ్యాయి. అశ్రిత్ మరణవార్త తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# 9న హైదరాబాద్‌కు ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు..?




**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌కు రానున్నట్లు సమాచారం. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చి సిట్ విచారణకు హాజరు కానున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఇవాళ సిట్ ముందు హాజరు కావాల్సింది.. కానీ ప్రభాకర్ రావుకు వన్ టైమ్ ఎంట్రీ ట్రావెలింగ్ పాస్ పోర్టు, వీసా అందలేదు. దీంతో ఆయన మన దేశానికి రావడానికి ఆలస్యమవుతున్నట్లు సమాచారం. అయితే 9వ తేదీన హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత 3 రోజుల్లో విచారణకు హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.మే 29న సుప్రీంకోర్టులో విచారణ జరిగింది ఇలా..ఫోన్ ట్యాపింగ్ కేసు ఓ రాజకీయ కక్ష సాధింపు అని, అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి ఈ కేసును వెంటాడుతున్నారని ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావు తరపు న్యాయవాదులు మే 29వ తేదీన సుప్రీంకోర్టుకు తెలిపిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ప్రభాకర్‌రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు హైకోర్టు తిరస్కరించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మే 29న విచారణ జరిగింది.జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్‌చంద్రశర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట పిటిషనర్ తరఫున దామా శేషాద్రినాయుడు, తెలంగాణ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. తొలుత శేషాద్రినాయుడు వాదనలు వినిపిస్తూ ప్రభాకర్‌రావు పోలీసు శాఖలో 30 ఏండ్లకు పైగా సేవలందించారని, క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వెళ్లారని చెప్పారు. అకడికి వెళ్లగానే ఆయనపై కేసు నమోదు చేశారని, పాస్‌పోర్ట్ కూడా రద్దు చేశారని తెలిపారు. మొదట ఆయనను దేశానికి రానిద్దామని, విచారణకు సహకరించకపోతే అప్పుడు చర్యలు తీసుకుందామని గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. మరి ప్రభాకర్‌రావు భారతదేశానికి వచ్చారా? అని జస్టిస్ నాగరత్న ప్రశ్నించగా, పాస్‌పోర్ట్ రద్దు చేసినందున ఆయన రాలేకపోతున్నారని శేషాద్రినాయుడు తెలిపారు.ముఖ్యమంత్రే ఈ కేసును వెంటాడుతున్నారు కోర్టు అనుమతిస్తే ప్రభాకర్‌రావు మన దేశానికి వచ్చేందుకు, విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని శేషాద్రినాయుడు తెలిపారు. ఈ కేసులో ఎంతమందికి ముందస్తు, రెగ్యులర్ బెయిల్ వచ్చిందని జస్టిస్ నాగరత్న ప్రశ్నించగా.. ఒకరికి ముందస్తు, నలుగురికి రెగ్యులర్ బెయిల్ వచ్చిందని బదులిచ్చారు. ప్రభాకర్ రావు మాదిరిగానే ఇదే కేసులో ఆరోపణలు ఎదురొంటున్న శ్రవణ్‌కుమార్‌రావుకు అమెరికా నుంచి వచ్చేందుకు కోర్టు అనుమతి ఇచ్చిందని గుర్తుచేశారు. ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపేనని తెలిపారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ అనేది ఎంతో సీరియస్ కేసని, దీన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. మిగిలిన నిందితులను ప్రభాకర్‌రావును ఒకేలా చూడొద్దని తెలిపారు.మీరే పాస్‌పోర్టు రద్దు చేస్తారు..మూడురోజులు సమయం ఇస్తే, చట్ట ప్రకారం ప్రభాకర్‌రావును భారత్‌కు తీసుకొస్తామని తుషార్ మెహతా తెలిపారు. దేశానికి వస్తే ఆయనను అరెస్టు చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించగా, అవునని మెహతా బదులిచ్చారు. సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తూ.. లావేశ్ వర్సెస్ స్టేట్ (ఎన్సీటీ ఆఫ్ ఢిల్లీ), (2012) తీర్పును ప్రస్తావించారు. ప్రభాకర్‌రావుకు మందుస్తు బెయిల్ ఇవ్వకూడదని అన్నారు. దీనిపై జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. 'ఒకవైపు మీరు పాస్‌పోర్టు రద్దు చేయించారు. అతడు ఒక ప్రకటిత నేరస్తుడని అంటున్నారు. మరోవైపు.. అతడు దేశానికి తిరిగిరావడం లేదని చెప్తున్నారు. ముందయితే.. ఆయన్ని మనదేశానికి రానివ్వండి. దర్యాప్తును జరగనివ్వండి' అని వ్యాఖ్యానించారు. 'ప్రభాకర్‌రావుకు భారతదేశానికి మాత్రమే ప్రయాణించడానికి పాస్‌పోర్ట్ లేదా ప్రయాణ పత్రాన్ని అందించండి. అది అందిన మూడు రోజుల్లోపు ఆయన దేశానికి తిరిగి వస్తానని, దర్యాప్తు అధికారి ముందు విచారణకు హాజరవుతానని కోర్టుకు ప్రమాణపత్రం అందజేయాలి. మధ్యంతర రక్షణను అలుసుగా తీసుకోవద్దు. విచారణకు అన్ని విధాలా సహకరించాలి. తదుపరి విచారణ వరకు పోలీసులు ప్రభాకర్‌రావుపై ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దు. దర్యాప్తు స్థితి నివేదికను తదుపరి విచారణ రోజును దర్యాప్తు అధికారి సమర్పించాలి' అని సుప్రీంకోర్టు తన తీర్పులో పేరొంది. తదుపరి విచారణను ఆగస్టు 5కు వాయిదా వేసింది.

# మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి



**ఖిలావరంగల్:** మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున అన్నారు. గురువారం వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్ కు అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి ఎస్) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 4 కాలేజీలు ఉండగా 3 కాలేజీలకు ఈ నెల 3వ తేదీన అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు.వరంగల్ మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు మౌలిక వసతులు, ప్రాక్టికల్స్ కు ల్యాబ్ సౌకర్యం ఉన్నప్పటికి కళాశాలను ఎత్తివేసే ఆలోచనలో ఉంది కాబట్టే నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. ఈ నోటిఫికేషన్ చూసిన వెంటనే వెటర్నరీ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. వెటర్నరీ పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన నోటిఫికేషన్ సవరణ చేసి వరంగల్ మామునూరు వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, జిల్లా నాయకులు పోలబోయిన రాజు, గాదె ప్రణయ్, పరిమళ శశిధర్, బండి అరుణ్, పి. కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు వివాదంపై వెనక్కి తగ్గిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్..
## 32 మంది విద్యార్థుల సస్పెన్షన్ రద్దు




**ఢిల్లీ:** ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వెనక్కి తగ్గింది. ఫీజు వివాదం నేపథ్యంలో 32 మంది విద్యార్థుల సస్పెన్షన్‌ను రద్దు చేసింది. ఢిల్లీ హైకోర్టుకు ఈ మేరకు సమాచారం ఇచ్చింది. పెరిగిన ఫీజులు చెల్లించనందుకు 32 మంది విద్యార్థులను ద్వారకలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సస్పెండ్ చేసింది. (%ణూూ ఇఝతీఝ%) దీంతో ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఆమోదించని ఫీజులను వసూలు చేస్తున్నారని, గతంలో ఉన్న నెలవారీ ఫీజు రూ.7,000 నుంచి రూ. 9,000కు పెంచారని ఆరోపించారు.కాగా, పేరెంట్స్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి సచిన్ దత్తా తీర్పును ప్రకటించనున్న తరుణంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వెనక్కి తగ్గింది. 'విద్యార్థులను తొలగించిన సస్పెన్షన్ ఉత్తర్వును మేం ఉపసంహరించుకున్నాం. సోమవారం ఆ మేరకు అఫిడవిట్ కూడా దాఖలు చేశాం' అని స్కూల్ తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.మరోవైపు స్కూల్ జాబితా నుంచి తొలగించిన 32 మంది విద్యార్థులను వెంటనే తిరిగి చేర్చుకోవాలని ద్వారకా ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు విద్యా శాఖ డైరెక్టరేట్ ఆదేశాలు జారీ చేసింది. స్కూల్ చర్యలు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించాయని, విద్యా శాఖ అనుమతి లేకుండా ఫీజు పెంపు నిషేధమని, ఫీజు సమస్యల పరంగా విద్యార్థులపై ఎలాంటి వివక్ష చూపకూడదని ఆ ఉత్తర్వులో పేర్కొంది.

# డీఈఈ సెట్‌లో 78.18 శాతం మంది ఉత్తీర్ణత.. స్టేట్ టాపర్లు వీరే..

TS DEECET

**హైదరాబాద్, జూన్ 5 :** డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ), డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన డీఈఈసెట్-2025 ఫలితాలు విడుదలయ్యాయి. 2025 28 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు మే 25న ఆన్‌లైన్‌లో నిర్వహించిన పరీక్ష ఫలితాలను అధికారులు గురువారం విడుదల చేశారు. ఈ సారి 78.18 శాతం విద్యార్థులు ఈ పరీక్షలో క్వాలిఫై అయ్యారు. మొత్తం 48,815 మంది ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 33,321 మంది పరీక్షరాస్తే, వీరిలో 28,442 మంది (78.18శాతం) అర్హత సాధించినట్లు అధికారులు వెల్లడించారు..టాపర్లు వీరే..మీడియం వారిగా టాపర్లను పరిశీలిస్తే తెలుగు మీడియంలో 77 మార్కులతో తక్కళ్లపల్లి హరిత స్టేట్ టాపర్‌గా నిలిచారు. ఇంగ్లీష్ మీడియంలో 87 మార్కులతో పసునూరి అభినవ రెడ్డి, ఉర్దూ మీడియంలో 67 మార్కులతో మీడియం వారిగా తీసుకుంటే ఫరాజ్ అహ్మద్‌లు టాపర్లుగా నిలిచారు. మీడియం వారిగా తీసుకుంటే తెలుగు మీడియంలో 19,900 మంది విద్యార్థులకు 15,478 మంది పరీక్షకు హాజరుకాగా, వీరిలో 11,288 (72.79శాతం) క్వాలిఫై అయ్యారు. ఇంగ్లీష్ మీడియంలో 22,051 మంది దరఖాస్తు చేసుకోగా, 18,983 మంది పరీక్ష రాయగా, 14,848 (38,94శాతం) క్వాలిఫై అయ్యారు. ఉర్దూమీడియంలో 1,884 మందికి 1,982 మంది పరీక్షరాస్తే, వీరిలో 530 మంది అర్హతసాధించారు.19 నుంచి సర్టిఫికెట్ వెరిఫికే షన్డీఈఐఈడీ, డీపీఎస్ఈ కోర్సుల్లోని సీట్ల భర్తీ కౌన్సెలింగ్ ఈ నెల 9 నుంచి ప్రారంభంకానుంది. ఈ నెల 9 నుంచి 13 వరకు రాష్ట్రంలోని 10 డైట్ కాలేజీల్లో అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. ఈ నెల 14 నుంచి 17 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా 50కి పైగా డైట్ కాలేజీల్లో నాలుగువేల వరకు సీట్లున్నట్లు సమాచారం.

# ఫేస్‌బుక్‌లో ఫేక్ ఐడీలు నకిలీ ఖాతా సృష్టించి.. డబ్బులు వసూళ్లు

### బాధితుల్లో ఐఏఎస్, ఐపీఎస్, సీఆర్‌పీఎఫ్ అధికారులు
### నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు




**సిటీబ్యూరో,** సీనియర్ ప్రభుత్వ అధికారుల పేరుతో ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతాలు సృష్టించి వారి అసలు ఖాతాల్లో ఉన్న ఫ్రెండ్స్‌కు రిక్వెస్టులు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్న 19 ఏండ్ల యువకుడిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన సీనియర్ బ్యూరోక్రాట్..తన పేరుతో నకిలీ ఫేస్ బుక్ ఐడీ సృష్టించి ఆ ఖాతాను ఉపయోగించి ఫ్రెండ్ రిక్వెస్టులు పంపడం, తన ఒరిజినల్ ఖాతాలో ఉన్న స్నేహితులు, బంధువుల నుంచి డబ్బులు కోరారని సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా తన ఫొటోలను ఉపయోగించి చాలా నకిలీ ప్రొఫైళ్లను తయారు చేశారని, తాను సీఆర్‌పీఎఫ్ ఆఫీసర్‌నని తప్పుగా చెప్పి మిగతా అనుచితమైన, తప్పుదారి పట్టించే మెసేజ్‌లు పెట్టారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు రాజస్థాన్ రాష్ట్రంలోని బహదూర్‌పూర్‌కు చెందిన అర్బాజ్‌ఖాన్ అనే 19 ఏండ్ల యువకుడిని అరెస్ట్ చేశారు. ఇతనిపై తెలంగాణలో రెండు కేసులు ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, సీఆర్‌పీఎఫ్ అధికారుల పేర్లతో నకిలీ ఫేస్‌బుక్ ఐడీలు, వాట్సాప్ ప్రొఫైల్స్ సృష్టించి వారి సహోద్యోగుల నుంచి నిందితుడు డబ్బులు లాగాడని పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు సీనియర్ ఐపీఎస్ అధికారిణి రశ్మీ పెరుమాల్ పేరుతో నకిలీ ఫేస్ బుక్ ఐడీ క్రియేట్ చేసి కొందరికి ఫ్రెండ్స్ రిక్వెస్ట్ పంపించినట్లు ఓ వ్యక్తి హైదరాబాద్ పోలీసులకు ఎక్స్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై వారు ఆ ఐడీ నకిలీదని చెప్పి ఎవరూ ఇటువంటి రిక్వెస్ట్‌లకు సంప్రదించవద్దని సూచించారు.పెరిగిన నకిలీ ఖాతాల ఫిర్యాదులు..ఫేస్‌బుక్‌లో కొంతయాక్టివ్‌గా ఉండి నలుగురిలో పేరు కలిగిన వ్యక్తులను మోసగాళ్లు టార్గెట్ చేస్తున్నారు. వీరి పేర్లపై నకిలీ ఖాతాలను సృష్టించి వారి ఖాతాలో ఉన్న ఫ్రెండ్స్ లిస్ట్‌ను ఫేస్‌బుక్ ద్వారా సంప్రదించి వసూళ్ల దందాకు పాల్పడుతున్నారు. సాధారణ వ్యక్తుల పేర్లపైనే కాకుండా అత్యున్నత సివిల్ సర్వీసుల్లో ఉన్న అధికారుల పేర్లతో నకిలీ ఖాతాలు రావడం కలకలం సృష్టిస్తోంది. ఇటీవల ఈ తరహా ఫిర్యాదులు తమకు ఎక్కువగా అందుతున్నాయని సైబర్ క్రైమ్ పోలీసులు చెప్పారు. ఈ తరహా మోసాలు దాదాపుగా రాజస్థాన్ రాష్ట్రంలోని బహదూర్‌పూర్ నుంచే జరుగుతున్నట్లు తెలిపారు. ఒకవైపు ఈ నేరాలపై దృష్టిపెట్టిన పోలీసులు.. ఫేస్‌బుక్‌కు కూడా లేఖ రాశారు. ఎవరి పేరు మీదైనా నకిలీ ఖాతాలు సృష్టించినట్లు తెలిసినా.. ఎవరైనా అధికారుల పేర్లతో రిక్వెస్ట్ పంపించినా.. అది నిజమేనా కాదా నిర్ధారించుకుని సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు సూచించారు.

# గుట్టు చప్పుడు కాకుండా నకిలీ విత్తనాల విక్రయ దందా.. నామమాత్రంగా వ్యవసాయ అధికారుల తనిఖీలు

**నల్లబెల్లి, జూన్ 05 :** నకిలీ విత్తనాల ముఠా సభ్యుల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. వర్షాలు ప్రారంభం కావడంతో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో నిషేధిత 3 (లూజ్) విత్తనాల విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం, కొండాయిలుపల్లె, కొండాపురం, మామిండ్ల వీరయ్య పల్లె తదితర గ్రామాలకు సంబంధించిన కొంతమంది ఓ ముఠాగా ఏర్పడి ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుండి నకిలీ 3 విత్తనాలను దిగుమతి చేసి రైతులకు కిలో రూ,3000 లకు రైతులకు విక్రయిస్తున్నారు.అధిక దిగుబడి వస్తుందని కొందరు రైతుల నమ్మకాలను నకిలీ విత్తనాల వ్యాపారులు సొమ్ము చేసుకుంటూ అన్నదాతలను నట్టేట ముంచుతున్నారు. అయితే %3 సాగు చేసిన రైతులకు ఇదే నకిలీ విత్తనాల ముఠా సభ్యులు పంటపై పిచికారి చేసేందుకు ప్రభుత్వ



నిషేధిత గ్లైపోసెట్ మందులు సైతం ముందస్తుగానే సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈ అక్రమ దందాలో నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ఫర్టిలైజర్స్ డీలర్లు సైతం రాత్రి వేళల్లో రైతులకు నకిలీ విత్తనాలను డోర్ డెలివరీ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారంఇదిలా ఉంటే ప్రతి వానకాలం సీజన్లో ఇదే ముఠా సభ్యులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిసినప్పటికీ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా ఎరువుల దుకాణాల తనిఖీలు చేస్తున్నామంటూ చేతులు దులుపుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నల్లబెల్లి మండల వ్యాప్తంగా జరుగుతున్న నకిలీ విత్తనాల అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం.. కాలి బూడిదైన వస్తువులు

**ఖిలావరంగల్:** ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమైంది. ఇంటిలోని గృహప్రకారణాలు దుస్తులతో సహా ఫర్నిచర్ కాలి బూడిదయింది. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున శివనగర్ లో జరిగింది. బాధితులు తెలిపిన కథనం ప్రకారం.. శివనగర్ రుద్రమాంబ నగర్ కు చెందిన ఏటూరి పారిజాతం, దేవేంద్రాచారి దంపతులు అనారోగ్య కారణాలతో హైదరాబాదులోని ఓ దవాఖానకు వెళ్లారు. గురువారం ఉదయం 5 గంటల ప్రాంతంలో ఇంటిలో నుంచి పొగలు వస్తుండడం గమనించిన స్థానికులు అప్రమత్తమయ్యారు.తలుపులు పగలగొట్టి మంటలను ఆర్పివేసి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు. అయితే అప్పటికే ఇంటిలోని గృహపకరణాలు, దుస్తులు తదితర



వస్తువులన్నీ కాలిపోయాయి. బాధితులు హుటాహుటిన వరంగల్ కు చేరుకొని ఇంటి పరిస్థితిని చూసి రోదించారు. కట్టు బట్టలు మినహా సర్వం కాలిపోయాయని కన్నీటి పర్యంతమయ్యారు. అగ్ని ప్రమాదంలో ఇంటి పైకప్పు రేకులు కూడా కాలిపోగా నిలువ నీడ కూడా లేదని ఆవేదన చెందారు.ప్రభుత్వం స్పందించి తగిన నష్ట పరిహారం అందించాలని బాధితులు స్థానికులు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా విషయం తెలిసి స్థానిక నాయకులు మెరుగు అశోక్ బాధితులను పరామర్శించారు. రూ 10,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే గడ్డం రవి 50 కిలోల బియ్యం అందజేశారు. ప్రభుత్వం స్పందించి నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇంటి తో పాటు ఆర్థిక సాయం అందజేయాలని కోరారు.

# గురుకుల విద్యార్థుల ఆత్మహత్యలపై చైల్డ్??రైట్స్?? కమిషన్ ఆగ్రహం

**హైదరాబాద్, జూన్ 5 :** రాష్ట్రంలోని గురుకులాల్లో చోటు చేసుకుంటున్న విద్యార్థుల ఆత్మహత్యలపై నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్?? రైట్స్?? తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు సత్వరం చర్యలు చేపట్టాలని, అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో వార్డెన్లను, కౌన్సెలర్లను నియమించాలని స్పష్టం చేసింది.ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్?మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీని ఎన్‌సీపీసీఆర్ ఆదేశిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా గురుకులాల్లో గత ఏడాదిన్నర కాలంలోనే అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అందుకు ప్రధాన కారణం గురుకులాల్లో అమలు చేస్తున్న టైంటేబులేనని వివరిస్తూ రాష్ట్రానికి చెందిన ఒకరు ఎన్‌సీపీసీఆర్‌కు ఫిర్యాదు చేశారు. అవిశ్రాంతమైన టైంటేబుల్ మూలంగా గురుకుల

NCPCR
National Commission for Protection of Child Rights

విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఫలితంగానే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆ ఫిర్యాదులో వెల్లడించారు.ఈ నేపథ్యంలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు, విద్యార్థులకు నిరంతం కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ప్రతీ గురుకులంలో కౌన్సెలర్‌ను నియమించాలని, అదేవిధంగా పర్యవేక్షణ కోసం వార్డెన్లను నియమించేలా చూడాలని ఎన్‌సీపీసీఆర్‌కు ఆ ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. గురుకులాల్లో చోటుచేసుకున్న విద్యార్థుల ఆత్మహత్యలు, తదితర అంశాలకు సంబంధించిన ఆధారాలను కమిషన్‌కు అందజేశారు. ఆయా అంశాలను పరిశీలించిన నేషనల్ చైల్డ్?? రైట్ ప్రొటెక్షన్ కమిషన్ తాజాగా స్పందించింది. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు అన్ని గురుకులాల్లో కౌన్సెలర్లను, వార్డెన్లను నియమించాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించింది.

# బీజేడీ మాజీ ఎంపీని రహస్యంగా పెళ్లాడిన టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ మహువా మొయిత్రా (విదేశాల్లో రహస్యంగా పెళ్లాడింది. ఒడిశాకు చెందిన బీజు జనతాదళ్ (బీజేడీ) సీనియర్ నేత, పూరీ మాజీ ఎంపీ పినాకి మిశ్రాను మే 3న జర్మనీలో ఆమె వివాహం చేసుకున్నట్లు టెలిగ్రాఫ్ పేర్కొంది. సాంప్రదాయ దుస్తులు ధరించి, బంగారు ఆభరణాలతో అందంగా ముస్తాబైన మహువా మొయిత్రా, మిశ్రా చేయిపట్టుకున్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే మహువాతో పాటు టీఎంసీ కూడా ఆమె పెళ్లి గురించి ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.కాగా, అస్సాంలో జన్మించిన మహువా మొయిత్రా పెట్టుబడి బ్యాంకర్‌గా కెరీర్‌ను ప్రారంభించింది. 2010లో



మమతా బెనర్జీ పార్టీలో ఆమె చేరింది. 2019లో పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణనగర్ నియోజకవర్గం నుంచి తొలిసారి లోక్‌సభకు ఎన్నికైంది. 2024లో మరోసారి విజయం సాధించింది. టీఎంసీ ఫైర్ బ్రాండ్‌గా పేరుగాంచిన మహువా మొయిత్రా పార్లమెంట్ ప్రసంగాలతో జాతీయంగా ప్రాముఖ్యత పొందింది.మరోవైపు మహువా మొయిత్రా తొలుత డానిష్ ఫైనాన్షియర్ లార్స్ బ్రూర్సెన్‌ను పెళ్లి చేసుకున్నది. కొంత కాలం తర్వాత వారిద్దరూ విడాకులు తీసుకున్నారు. అనంతరం న్యాయవాది జై అనంత్ దేహద్రాయ్‌తో మూడేళ్ల పాటు ఆమె రిలేషన్‌లో ఉన్నది. అయితే మోసం చేసే మాజీ ప్రేమికుడని ఆమె ఆరోపించింది.

# రోడ్డుకు మరమ్మతులు చేసిన పోలీసులు..కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**ఏటూరు నాగారం :** మండల కేంద్రంలోని జాతీయ రహదారి నుంచి ఎక్కెల గ్రామానికి వెళ్లే రహదారిని పోలీసులు గురువారం మరమ్మతులు చేశారు. జాతీయ రహదారి నుంచి ఉన్న రోడ్డుకు మధ్య గుంతలుగా ఉండటంతో పోలీసులు రోడ్డుపై నుంచి తొలగించిన బీటీ చూర మట్టి తో గుంతలను పూడ్చివేశారు. ఇక్కడ రోడ్డు దిగే క్రమంలో గుంతలు ప్రమాదకరంగా ఉన్నట్లు గుర్తించిన పోలీసులు సమాజ సేవలో భాగంగా ఈ పని చేశారు. స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో రోడ్డు మరమ్మతు చేశారు రహదారులపై ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో మరమ్మతు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.వర్షాకాలంలో మట్టి కొట్టుకుపోయి మరింత గుంతలు



ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మరమ్మతు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ట్రాక్టర్లలో మట్టి తెప్పించి జెసిబితో చదును చేయించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రాత్రివేళ ప్రయాణంలో వేగం తగ్గించుకోవాలని ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.మద్యం తాగిన తాగిన తర్వాత డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని సూచించారు. వర్షాకాలంలో ప్రయాణం చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని వాహనదారులను కోరారు. పోలీసులు మరవ్మతులు చర్యలు చేపట్టడంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

# జాయింట్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని డాక్యుమెంట్ రైటర్ల ఫిర్యాదు

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్టర్ -1గా విధులు నిర్వహిస్తున్న విజయకాంత్ రావుపై చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన డాక్యుమెంట్ రైటర్లు ఆదిలాబాద్ అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవికి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని 59 సర్వేనెంబర్ భూమిలో ఇటీవల జాయింట్ సబ్ రిజిస్టర్ ఎల్ఆర్ఎస్ లేకుండా 80 ప్లాట్ లకు రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు.గతంలో సైతం ఈయన ఏజెన్సీ ప్రాంతమైన ఈ యాపలగూడలో సరైన పత్రాలు లేని స్థలానికి సైతం రిజిస్ట్రేషన్ చేశారని ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం అవినీతి ,అక్రమాలకు నిలయంగా మారిందని, డబ్బులు లేనిదే ఏ పని జరగడం లేదని డాక్యుమెంట్ రైటర్ల సంఘం నాయకులు ఆరోపించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం సిబ్బంది దళారులుగా అవతారమెత్తి, ఇండ్ల స్థలాల కొనుగోలుదారుల వద్ద నుంచి డబ్బులు వసూలుఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్టర్ -1గా విధులు నిర్వహిస్తున్న విజయకాంత్ రావుపై చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన డాక్యుమెంట్ రైటర్లు ఆదిలాబాద్ అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవికి ఫిర్యాదు చేశారు. చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు.రిజిస్ట్రేషన్



కార్యాలయం అవినీతి ,అక్రమాలకు నిలయంగా మారిందని, డబ్బులు లేనిదే ఏ పని జరగడం లేదని డాక్యుమెంట్ రైటర్ల సంఘం నాయకులు ఆరోపించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం సిబ్బంది దళారులుగా అవతారమెత్తి, ఇండ్లు స్థలాల కొనుగోల ుదారుల వద్ద నుంచి డబ్బులు వసూలుఆ దిలాబాద్‌రిజిస్ట్రేషన్ కార్యాలయ లోని అవినీతిపై ఇంతకుముందు అధికార ులకు ఫిర్యాదులు చేసిన పట్టించు కోలేద న్నారు. సబ్ రిజిస్టర్ విజయకాంత్ రావుతోపాటు సిబ్బంది అవినీతిపై రిజిస్ట్రేషన్ శాఖ డీజీకి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

# చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి

**అమరావతి :** వేసవి సెలవుల్లో సరదాగా గడపడానికి ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు ప్రమాదవశాత్తు చెరువులో పడి దుర్మరణం చెందారు. చిత్తూరు జిల్లా ( వి.కోట మండలం మోట్లపల్లిలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కుషాల్, నిఖిల్, జగన్ అనే ముగ్గురు స్నేహితులు సమీపంలోని చెరువులో ఈత కోసం వెళ్లారు.వీరిలో ఒకరు చెరువులో మునిగిపోతుండగా మరో ఇద్దరు అతడిని కాపాడేందుకు దిగారు. ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా స్థానికులు మరొకరిని ఒడ్డుకు చేర్చి చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులు ఉండడంతో వారి కుటుంబంలో , గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి : మంత్రి పొన్నం ప్రభాకర్డిషనల్ కలెక్టర్ శ్యామల దేవికి ఫిర్యాదు చేశారు.



**హైదరాబాదు, జూన్ 5** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గోల్కొండ ఏరియా హాస్పిటల్లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయి. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో ఆక్సిజన్ పెట్టుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఢిల్లీ కాలుష్యం అయిపోయింది.అక్కడ నుండి ప్రజలు వేరే రాష్ట్రాలకు వలస పోతున్నారు. వాహనాలు నడిపించే పరిస్థితి లేదన్నారు. కాలుష్యాన్ని నియంత్రణ చేసుకోకపోవడం అనేక రకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయని చెప్పారు. మనకు అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే చెట్లు నాటాలన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# కాచిగూడ పరిధిలో రైలు ఢీకొని యువకుడు మృతి

**కాచిగూడ, జూన్ 5 :** పట్టాల పక్కన నడుచుకుంటూ వెళుతుండగా రైలు ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని యువకుడు(25) గురువారం ఉదయం జూకల్ %-% ఉందానగర్ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా అదే సమయంలో ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కాచిగూడ రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదే హాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుని వంటిపై ఆకుపచ్చ రంగు చొక్కానీలి రంగు ప్యాంటు ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. మృతుని వివరాల కోసం 9948695948 లో సంప్రదించాలని హెచ్.సి సమ్మయ్య కోరారు.



# చిన్న రాయుడు చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా



**మల్కాజ్‌గిరి, జూన్ 5 :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని చిన్నరాయుడు చెరువులో అక్రమంగా నిర్మించిన మూడు భవనాలను హైడ్రా అధికారులు కూల్చి వేశారు. చెరువులో ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని హైడ్రాధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులను స్వీకరించిన అధికారులు భవనాలను పరిశీలించి ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించినట్లు గుర్తించి కూల్చివేశారు. భవనాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్న సందర్భంగా భవన యజమానులు అధికారులతో వాదించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అల్వాల్ చెరువులో ఆక్రమణలు.. హైడ్రా కూల్చివేతలు

**హైదరాబాద్: హైడ్రా** అధికారులు మరోసారి బుల్డోజర్లకు పనిచెప్పారు. అల్వాల్‌లోని చిన్నరాయుని చెరువులో ఆక్రమణలు కూల్చివేసు _న్నారు. గురువారం ఉదయాన్నే బుల్డోజర్లు, ఎక్స్‌కావేటర్లతో చిన్నరాయుని చెరువు వద్దకు చేరిన హైడ్రా సిబ్బంది చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన భవనాలను నేలమట్టం చేస్తున్నారు. ఇప్పటికే మూడు భవన నిర్మాణాలను కూల్చివేశారు. ఈ క్రమంలో నిర్మాణదారులకు, హైడా అధికారులకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో పోలీసులు, హైడ్రా సిబ్బంది అక్కడ మోహరించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో భవన నిర్మాణాలపై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో కూల్చివేతలు చేపట్టారు



# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు

**కొండపాక (కుకునూర్‌పల్లి), జూన్ 5 :** ద్విచక్ర వాహనం పై వెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్‌ను గుర్తు తెలియని కారు వెనక నుంచి ఢీ కొట్టడంతో తీవ్రమైన గాయాలైన సంఘటన కొండపాక మండలం దుద్దెడ గ్రామ శివారులోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట గురువారం చోటు చేసుకుంది.కోహెడ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వేణు గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి వచ్చి తిరిగి సిద్దిపేటకు వెళ్తున్న క్రమంలో కమిషనర్ ఆఫీస్ బయటకు రాగానే తన వెనుకాలే వచ్చిన కారు వెనక నుంచి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో కానిస్టేబుల్ రోడ్డు పై పడిపోయాడు. ప్రమాద అనంతరం కారు డ్రైవర్ తన కారును ఆపకుండా బైక్‌ను 100 మీటర్ల దూరం వరకు ఈడ్చుకెళ్లి రోస్ రెస్టారెంట్ వద్ద వదిలి వెళ్లి పోయింది. 108 వాహనంలో క్షతగాత్రుడిని సిద్దిపేట ఏరియా దవాఖానకు తరలించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహం అందించాలి

## స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజీమ్

**ముగిసిన సిపిఎల్ త్రీ విజేతలకు బహుమతుల**



**వేములవాడ:**చందుర్తి గ్రామీణ క్రీడలకు, క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ అన్నారు..చందుర్తి మండల కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న సి పి ఎల్ సీజన్ త్రీ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీమ్ హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ప్రతీఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు,తద్వారా శారీరకంగా దృఢంగా ఉండటానికి క్రీడలు దోహదపడుతుందన్నారు. గత కొన్ని ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్టేడియంలు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైతున్నాయని అన్నారు.. అనంతరం బహుమతుల దాత మర్రి రమేష్ , నిర్వాహకులు గుగ్గిళ్ళ సాగర్ ను ఆయన అభినందించారు.. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు , క్రీడాకారులు, పాల్గొన్నారు.

# పంచముఖి వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షునిగా సోమ శ్రీనివాస్(కంకర శీను)**



**పటాన్ చెరు** :పటాన్ చెరు పంచ ముఖి వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక యింది. గౌరవ అధ్య క్షులుగా మనోహర్, విరుపాక్ష, చంద్రశేఖర్, శ్రీనివాస్, సాయి కుమార్, అధ్యక్షునిగా సోమ శ్రీనివాస్(కంకర శీను), కార్యదర్శిగా చవ్వ రమేష్, కోశాధికారిగా పవన్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా వరప్రసాద్, సంయుక్త కార్యదర్శి శంకర్ గౌడ్, నిర్వాహక కార్యదర్శిగా వెంకటేష్ మూర్తి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వీరు దేవాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

# మల్టీడిసిప్లినరీ ఇంజనీరింగ్ లో ధోరణులు, ఆవిష్కరణలపై గీతంలో జాతీయ చర్చాగోష్ఠి

**- ముఖ్య అతిథిగా లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నీ**
**- వక్తలుగా వింగ్ కమాండర్లు, పరిశ్రమ నిపుణులు**

GITAM
DEEMED TO BE UNIVERSITY

**పటాన్ చెరు** :నూతన విద్యా సంవత్సరం ఆరంభంలోనే,అధునాతన అంశాలపై అవగా హన కల్పించే జాతీయ చర్చాగోష్ఠికి హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ వేదిక కాబోతోంది. 'మల్టీడిసిప్లినరీ ఇంజనీరింగులో ధోరణులు, ఆవిష్కరణలు' అనే అంశంపై జూలై 10, 11 తేదీలలో ఒక జాతీయ స్థాయి చర్చాగోష్ఠిని నిర్వహించినున్నట్టు గురువారం పేర్కొన్నారు. రక్షణ, విద్య, పరిశ్రమల నుంచి ఆలోచనాపరులైన నాయకులను ఆహ్వానించి, ఇంజనీరింగ్ భవిష్యత్తును రూపొందిస్తున్న తాజా సాంకేతిక పురోగతిపై అంతర్దృష్టులను పంచుకునే వేదికగా ఈ చర్చాగోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమం వివిధ రంగాల మధ్య సహకారాన్ని పెంపొందించి, వినూత్న, బహుళ విభాగాల పరిష్కారాలపై చర్చలను ప్రేరేపిస్తుందని తెలిపారు. ఈ రెండు రోజుల చర్చాగోష్ఠిలో ముఖ్య అతిథిగా ఎంసీఈఎంఈకి చెందిన లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నీ పాల్గొంటారని, అలాగే భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్లు పలువురు వక్తలుగా తమ ఆలోచనలను పంచుకుంటారని వివరించారు. తొలి రోజు (జూలై 10న) ఉన్నత విద్య, ఏరోస్పేసులో విద్యా సలహాదారు ప్రొఫెసర్ శ్రీనివాసన్ సుందరరాజన్ 'వైమానిక యుద్ధానికి ఉద్భవిస్తున్న సాంకేతిక అవకాశాలు' అనే అంశంపై కీలకోపన్యాసం చేస్తారని తెలిపారు. హైదరాబాదులోని భారత వైమానిక దళ అకాడమీకి చెందిన వింగ్ కమాండర్ శివంచల్ అస్థానే భారత వైమానిక దళంపై ప్రేరణాత్మక ప్రసంగాన్ని వెలువరించనున్నారు. భారత నావికా దళంపై కమాండర్ రవి ప్రకాష్ సింగ్ తన అనుభవాలను పంచుకుని, యువ మనస్సులను ప్రేరేపిస్తారని తెలియజేశారు. రెండో రోజు (జూలై 11న) భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ ఆర్. ప్రధాన్‌బీ హైదరాబాదులోని అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ లాబొరేటరీ (ఏఎస్ఎల్) డైరెక్టర్ బి.వి. పాపారావుబీ హైదరాబాదు విశ్వవిద్యాలయం ఆచార్యుడు ప్రొఫెసర్ సిబా కె.ఉద్గాట ఉపన్యసిస్తారని పేర్కొన్నారు. ఈ విశిష్ట వక్తలు రక్షణ ఆధారిత ఆవిష్కరణలు, ఉద్భవిస్తున్న సాంకేతికతలు, వాటి అంతర్-విభాగ అనువర్తనాలపై వారి దృక్పథాలను పంచుకుంటారని తెలిపారు. ఇది ప్రభావవంతమైన విద్యా-పరిశ్రమ భాగస్వామ్యాలతో పాటు పరిశోధనలో సహరించుకునేందుకు మార్గం సుగమం చేస్తుందని ఆశిస్తున్నామన్నారు.ఈ చర్చాగోష్ఠిలో పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తల ఉపన్యాసాలు, విశిష్ట సాయుధ దళాల అధికారుల ప్రేరణాత్మక ప్రసంగాలతో పాటు ముఖాముఖిలో సందేహాల నివృత్తి వంటివి ఉంటాయని వివరించారు. ఇందులో పాల్గొని, విజయవంతంగా పూర్తిచేసిన వారికి ప్రసంశా పత్రాలను ఇస్తామన్నారు. వివరాల కోసం డాక్టర్ జె. ప్రకాష్ శ్రీవాస్తవ, కార్యక్రమ సమన్వయకర్త, 90311 02477ని సంప్రదించాలని, లేదా jsrivast@gitam.edu" ఈమెయిల్ చేయాలని సూచించారు.

# పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి



**ఆదోని** :మొక్కలు నాటిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప గారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెద్ద హరివాణం ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ నందు ఏర్పాటు చేసిన వనమహోత్సవం -2025 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ ప్రకృతిని రక్షించడం మన అందరి బాధ్యతగా పేర్కొన్నారు. వృక్షాలు మన జీవితానికి ఎంత అవసరమో వివరించడంతో పాటు, భవిష్యత్ తరాల కోసం పచ్చదనం పెంచాల్సిన అవసరాన్ని ప్రజలకు గుర్తుచేశారు. అలాగే ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పిస్తూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కి విముక్తి చెబుదాం అనే సందేశాన్ని అందించారుప్రజలందరూ సహకరిస్తేనే ప్రకృతి పరిరక్షణ సాధ్యమవుతుందని, ఆయన పిలుపునిచ్చారుబిఈ కార్యక్రమంలో జాలవాడి అదెప్ప బింగిపుజరి గాదిలింగ బింగిపుజరి బసవరాజ్ కొటేకల్ నాగప్ప కొటేకల్ గుర్లింగా బి.లింగన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# హిందు మతంలో విశిష్టమైనది "నిర్జల ఏకాదశి"

**(06 జూన్ 2025 "నిర్జల లేదా భీమ ఏకాదశి" పుణ్య గడియల సందర్భంగా)**

నిర్జల ఏకాదశి తిథి జూన్ 06, 2025 శుక్రవారం పుణ్య ఆధ్యాత్మిక గడియల్లో హిందూ మతస్థులు పరమ పవిత్రంగా జరుపుకుంటారు. 24 ఏకాదశుల్లో అత్యంత శక్తివంతమైనదిగా సవాలుతో కూడి ఉన్నదిగా భావిస్తారు. నిర్జల ఏకాదశి రోజున ఉపవాసం పాటిస్తే అత్యంత ఫలవంతమైనదిగా, కష్టతరమైనదిగా చెబుతారు. 24 రోజుల్లో పాటిస్తే లభించే పుణ్యం ఒక్క నిర్జల ఏకాదశి రోజున పాటిస్తే కలుగుతుంది. నిర్జల ఏకాదశి రోజున నీరు, ఆహారం తీసుకోకుండా 24 గంటల (06 జూన్ 2025న ఉదయం 2:15 గంటల నుంచి 07 జూన్ 2025న ఉదయం 4:47 గంటల వరకు) ఉపవాసం సవాలుగా తీసుకొని పాటించాలి. విశ్వాసం, క్రమశిక్షణ, సరైన భక్తితో పాటిస్తే పాపాలు తొలగిపోతాయని నమ్ముతారు.

**భీమ (పాండవ) ఏకాదశి:**
'నిర్' అనగా 'లేకుండా' అని, 'జలం' అనగా 'నీరు' అనే సంస్కృత పద అర్థం. నీరు వాడకుండా లేదా తీసుకోకుండా చేసే ఉపవాసాన్ని నిర్జల ఏకాదశి రోజుల అత్యంత పరమ పవిత్ర భక్తి ప్రపత్తులతో పాటిస్తారు. ఆహార ప్రియుడైన భీముడు అన్ని ఏకాదశి ఉపవాసాలు పాటించాలనుకున్నప్పటికీ ఆకలి నియంత్రించుకోలేక పోతాడు. ఈ సమస్య పరిష్కారం కోసం వ్యాస మహర్షిని సంప్రదిస్తాడు. సంవత్సరంలో ఒక్క నిర్జల ఏకాదశి రోజున కఠినమైన నీరు, ఆహారం తీసుకోకుండా ఉపవాసం చేస్తే అన్ని ఏకాదశుల్లో ఉపవాసం చేసిన ఫలితం లభిస్తుందని సలహా ఇస్తాడు. భీముడు నిర్జల ఏకాదశి రోజున ఉపవాసం పాటించి 24 ఏకాదశుల పుణ్యాన్ని పొందుతాడని శాస్త్రం వివరిస్తున్నది. నిర్జల ఏకాదశి రోజున బట్టలు, ఆహార ధాన్యాలు, గొడుగులు, చేతి ఫ్యాన్లు, నీటి కుండలు, బంగారం లాంటివని కూడా దానం చేయాలని సూచించబడింది.
నిర్జల ఏకాదశి ఉపవాసాన్ని భక్తితో పాటించిన భక్తుల పాపాల విముక్తి, పుణ్య నదుల్లో స్నానం చేసినంత పుణ్యం, జనన మరణ చక్రాల నుంచి విముక్తి (మోక్షం), దీర్ఘాయువు, వంశ రక్షణ, గృహ ఆనందం, కుటుంబ శ్రేయస్సు, విష్ణువు ఆశీర్వాద రక్షణ కలుగుతాయని నమ్మకం. నిర్జల ఏకాదశిని భీమ ఏకాదశి లేదా పాండవుల ఏకాదశి అని కూడా పిలుస్తారు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# రూఫ్ గార్డెనింగ్ చేద్దాం - బహుళ ప్రయోజనాలు పొందుదాం !

**(06 జూన్ "ప్రపంచ గ్రీన్ రూఫ్ లేదా హరిత పైకప్పు దినం" సందర్భంగా)**

పర్యావరణ విధ్వంసం కొనసాగుతోంది. భూమాతను కాలుష్య భూతం చుట్టేస్తున్నది. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమాత ఊపిరులను ఆపేస్తున్నాయి. భూమాతకు ప్రకృతి కట్టిన హరిత చీరలు పలుచబడుతున్నాయి. అడవులు తరిగి పోతున్నాయి. కార్చిచ్చులు కమ్మేస్తున్నాయి. గాలి కాలుష్యం ఊపిరితిత్తులను బాధిస్తోంది. నేలంతా నిస్సారమై ఎడారీకరణకు దారులు పడుతున్నాయి. జల వనరులు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండుతున్నాయి. ఇలాగే నేటి తరం నిర్లక్ష్యం చేస్తే రేపటి తరాల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని మరిచిపోతున్నాం. మనం చేయవలసిన చిన్న చిన్న పర్యావరణ హిత చర్యలకు శ్రీకారం చుడదాం. మన ఇంటిని కూడా హరిత చీరలతో కప్పేద్దాం. ఇంటి ముందు లేదా ఇంటి వెనక లేదా పైకప్పు (రూఫ్)ను కూడా మొక్కలు నాటి మన గృహాన్ని నందనవనంగా మార్చడానికి కార్యాచరణ మొదలు పెడదాం.

**రూఫ్ గార్డెనింగ్‌తో బహుళ ప్రయోజనాలు:**
ప్రతి ఒక్క గృహ యజమాని విధిగా తన ఇంటి పైకప్పు ప్రాంతంలో మొక్కలు నాటి బహుళ ప్రయోజనాలు పొందాలనే అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 06 జూన్ రోజున "ప్రపంచ హరిత పైకప్పు దినం" లేదా "వరల్డ్ గ్రీన్ రూఫ్ డే"ను పాటించుట ఆనవాయితీగా మారింది. 05 జూన్ రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్న వేళ మరుసటి రోజుననే ప్రపంచ హరిత పైకప్పు దినం రావడం విశేషంగా గుర్తు చేసుకోవాలి. రూఫ్ గార్డెనింగ్‌తో వాతావరణ ప్రతికూల మార్పులను అరికట్టడం, పట్టణాల్లో ఉష్ణోగ్రతలను తగ్గించడం, ఇల్లంతా చల్లదనం ఆవహించడం, పలు రకాల జీవులను ఆవాసాలు ఏర్పడడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం, ఇళ్లు సౌందర్యంగా మారి మానసిక ఉల్లాసం కలగడం, కూరగాయలు లేదా పండ్లు లేదా పూల మొక్కలతో ఆర్థిక వెసులుబాటు కలగడం,కార్బన్ ఉద్గారాల తగ్గడంతో భూతాప అదుపుకు మార్గం సుగమం కావడం, గాలి నాణ్యత పెరగడం, ఎక్కువైన నీటిని తీసుకోవడం, దుమ్ము ధూళిని అడ్డుకోవడం, గార్డెనింగ్ పనులతో వ్యక్తిగత ఆరోగ్యం పరిరక్షించబడడం, కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకోవడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. ఇప్పటికే తమ ఇంటి పైకప్పుల్లో మొక్కలు నాటిన వారు మరింత శ్రద్ధ తీసుకోవాలని, మొదలు పెట్టని వారు నేడే రూఫ్ గార్డెనింగ్ పనులకు శ్రీకారం చుట్టాలని కోరుకుందాం. మన ఇంటి పైకప్పు లేదా రూఫ్‌ను హరిత చీరలతో కప్పేద్దాం. గృహ నిర్మాణ సమయంలోనే రూఫ్ గార్డెనింగ్‌కు అనుకూలంగా నిర్మాణాలు చేపడదాం. మన ఇంటిని నందనవనంగా మార్చుకుందాం. మన ఇంట్లోనే ఆరోగ్యకర కూరగాయలు /పండ్లు/పూలను పండిద్దాం. ప్రతి రోజు మన ఇంటి పైకప్పులో ఉన్న మొక్కలతో ముచ్చట పెడదాం, మానసిక ఆనందాన్ని పొందుదాం, ఇరుగు పొరుగుకు ఆదర్శంగా నిలుద్దాం

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కరీంనగర్ నగరపాలక సంస్థను 66 డివిజన్లుగా ప్రకటించిన డీ లిమిటేషన్ ముసాయిదా..



**కరీంనగర్** :పూర్తిగా అశాస్త్రీయంగా అసంబద్ధంగా ఉందని... భారతీయ జనతా పార్టీ పక్షాన ముసాయిదాను వ్యతిరేకిస్తున్నట్లు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు.కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో గురువారం రోజు బీజేపీ పార్టీ నాయకుల తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరియు ఎంఐఎం పార్టీ కక్షపూరితంగా కుట్ర చేసి... బలమైన ప్రతిపక్షం ఉన్నచోట వారు మాత్రమే లబ్ధి పొందడానికి డివిజన్లను విభజన చేశారని మండి పడ్డారు. ప్రజా క్షేత్రంలో కొట్లాడటం చేతకాక...ప్రత్యర్థులను ఎదుర్కోలేక డీ లిమిటేషన్ ప్రక్రియలో కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. కరీంనగర్ లో ఏ ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ విజయం సాదిస్తుందని...బీజేపి వైపే ప్రజలు ఉన్నారని భావించి ఎలాగైనా అడ్డుకోవాలని కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుట్రలకు తెరలేపారని నిప్పులు చెరిగారు. నగరపాలక సంస్థ అశాస్త్రీయంగా విడుదల చేసిన డివిజన్ల విభజన ముసాయిదాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటేనే ఎంఐఎం అధికారంలోకి వచ్చినట్లేనని మండపడ్డారు. 2005 లో తొమ్మిది మంది ఎంఐఎం కార్పోరేటర్లు గెలిచేలా డివిజన్ల విభజన చేసి... ఎంఐఎం పార్టీకి డిప్యూటీ మేయర్ పదవిని కట్టబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. దాని కొనసాగింపుగానే 2025 లో మళ్లీ ఎంఐఎం పార్టీకి మేయర్ పీఠం కట్టబెట్టే కుట్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మరోసారి డివిజన్ల విభజను అశాస్త్రీయంగా చేయడం జరిగిందని అన్నారు. ఎంఐఎం పార్టీకి కరీంనగర్ కార్పోరేషన్ కట్టబెట్టే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తుందని నిప్పులు చెరిగారు. ఈ మోసపూరిత చర్యను బారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఆక్షేపించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన తర్వాత స్మార్ట్ సిటీకి నిధులు తీసుకోచ్చి గత 5 సంవత్సరాల కాలంలో నగరాన్ని చాలా గొప్పగా అభివృద్ధి చేశారని అన్నారు. నగరం సుంధరంగా తయారైందన్న విషయం ప్రజల కళ్లకు కనబడుతుందని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి నగర ప్రజలంతా... మళ్లీ బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నగరపాలక సంస్థ ఉన్నట్లయితే ఇంగా గొప్పగా అభివృద్ధి చెందుతుందనే ఆశతో ప్రజలు బీజేపి వైపు చూస్తుంటే... దాన్ని ఒర్వలేక... తట్టుకొక కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం పార్టీ నాయకులు తెరచాటు ఒప్పందాలు పెట్టుకొని డివిజన్లను అశాస్త్రీయంగా విభజన చేసి నగర ప్రజలను మరో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, రాపర్తి విజయ, వంగల పవన్ కుమార్, కాసర్ల ఆనంద్ కుమార్, దుర్శేద్ అనుప్, బండ రమణారెడ్డి, తాడేపు చంద్రమౌళి, కొండపల్లి సతీష్, కొలిపాక శ్రీనివాస్, బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ నాయకులు శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు

# హుస్నాబాద్-ఇందుర్తి ప్రయాణీకులకు తొలగనున్న కష్టాలు

**పూర్తయిన హుస్నాబాద్-ఇందుర్తి డబుల్ లేన్ రోడ్డు నిర్మాణ పనులు**
**రేపు రోడ్డును ప్రారంభించనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**
**24 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన అంచనాలకు పాలనాపరమైన ఆమోదం**
**బండి సంజయ్ కృషితో సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన రహదారి విస్తరణ పనులు**
**నిర్ణీత గడువులోపే1(5 నెలల్లోపే) రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసిన అధికారులు**





**హుస్నాబాద్** :హుస్నాబాద్ - ఇందుర్తి వెళ్లే ప్రయాణీకులకు శుభవార్త. గుంతల మయమై మట్టికొట్టుకుపోయిన సింగిల్ లేన్ రోడ్డుపై ప్రయాణిస్తూ తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రయాణీకులు ఇకపై డబుల్ రోడ్డుపై హాయిగా ప్రయాణించే అవకాశం కలిగింది. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో కేంద్ర రవాణా, జాతీయ రహదారుల సంస్థ హుస్నాబాద్ %-% ఇందుర్తి సింగిల్ లేన్ మట్టిరోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించింది. మొత్తం రూ.24 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలకు 2022 డిసెంబర్ లో పరిపాలనాపరమైన అనుమతులు మంజూరైన విషయం తెలిసిందే. కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి(సీఆర్ఐఎఫ్) కింద నిధులు విడుదలయ్యాయి. 15 నెలల వ్యవధిలో ఈరోడ్డును నిర్మించాలని ఒప్పందం కుదిరింది. 2024 మార్చిలో డబుల్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. నిర్ణీత వ్యవధిలోపే డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడం విశేషం. హుస్నాబాద్- ఇందుర్తి డబుల్ రోడ్డు విస్తరణలో భాగంగా దాదాపు 12.05 కిలోమీటర్ల పొడువునా నిర్మాణ పనులను పూర్తి చేశారు. ఇందుర్తి నుండి నవాబుపేట, కొండాపురం, అరెపల్లి, పొట్లపల్లి గ్రామాల మీదుగా హుస్నాబాద్ వరకు ఈ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించారు. ఈ రహదారి విస్తరణలో భాగంగా 22 పైప్ కల్వర్టులను పునర్నించారు. రోడ్డు పక్కనున్న బావులకు రక్షణ గోడలను సైతం నిర్మించారు. నిర్మాణ పనులన్నీ పూర్తి చేసుకోవడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రేపు (శుక్రవారం) ఉదయం హుస్నాబాద్-ఇందుర్తి రోడ్డును ప్రారంభించనున్నారు.వ్యవసాయ భూముల నడుమ సాగే ఈ రోడ్డు ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కేంద్రాలకు రవాణా చేయడంలో రైతులకు ఎంతగానో మేలు చేయనుంది. దీంతో పాటు హుస్నాబాద్ నుండి ఇందుర్తి మధ్యనున్న గ్రామాల రవాణా వేగవంతం కావడంతోపాటు ఎంతగానో ప్రయోజనం చేకూరనుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మట్టికొట్టుకుపోయి గుంతలమైన హుస్నాబాద్-ఇందుర్తి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు క్రుషి క్రుషి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక క్రుతజతలు తెలియజేశారు. నిర్ణీత సమయంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ అధికారులకు, కాంట్రాక్ట్ సంస్థను స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

1.గతంలో ఇందుర్తి - హుస్నాబాద్ సింగిల్ రోడ్డు దుస్థితి (ఫైల్ ఫోటోలు)
2. రోడ్డు విస్తరణ పనులు పూర్తై ప్రారంభానికి సిద్ధమైన హుస్నాబాద్ -ఇందుర్తి -డబుల్ రోడ్డు (తాజా ఫోటోలు)

# మంత్రి భయానికి నియోజకవర్గంలో అడుగుపెట్టని వ్యక్తి రంగయ్య పాదయాత్ర పేరుతో రాజకీయం చేస్తున్నాడు: ఎమ్మెల్యే అమిలినేని







**అనంతపురం 05:**డీఎస్సీ శిక్షణ కేంద్రంతో అభ్యర్థులకు అండగా నిలిచాం అని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ అభ్యర్థులకు మోడల్ డీఎస్సీ నిర్వహించారుమాజీ ఎంపీ తలారి రంగయ్య మంత్రి భయానికి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోకి అడుగుపెట్టడానికి కూడా సాహసం చేయలేదు అలాంటి వ్యక్తి నేడు ఆర్డీటీ పరిరక్షణ అంటూ పాదయాత్ర పేరుతో రాజకీయం చేస్తున్నారని అలాంటి వారిని ప్రజలు కూడా నమ్మరని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు దుయ్యబట్టారునేడు వాసవి కళ్యాణమంటపంలో జరిగిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ 60 ఏళ్లుగా మన జిల్లాలో మరి ముఖ్యంగా కళ్యాణదుర్గం ప్రాంతానికి అన్ని రంగాల్లోను విశేష కృషి చేసిందని 2021లోనే ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయకుండా ఆపిన విషయం తెలిసిన జగన్ ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న రంగయ్య ఎందుకు నోరు మెదపలేదో ముందు చెప్పాలని ఇప్పుడు కేవలం తన రాజకీయ ప్రయోజనాల కోసం పాదయాత్ర చేస్తున్నాడు తప్ప ఆర్డీటీ సంస్థ పరిరక్షణ కోసం కాదని పేర్కొన్నారు ఇప్పటికే ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ అయిన మాంచో ఫెర్రర్ కు కేంద్ర హెూమ్ శాఖ కార్యాలయం నుంచి ఎఫ్ సి ఆర్ ఏ కు దరఖాస్తు చేయమని ఫోన్ చేశారని తెలిపారు కళ్యాణదుర్గం ప్రాంతంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బద్దె నాయక్ అనేక మందికి విద్య, వైద్యానికి సాయం అందిస్తున్నారని, రాష్ట్రంలో మొట్టమొదటిగా మార్కెట్ యార్డులో నిష్ణాతులైన అధ్యాపకుల చేత ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయగా 1200 మందికి పైగా అభ్యర్థులు శిక్షణ తీసుకున్నారని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ నిర్వహించడం చాలా గొప్ప విషయమని దాంతో పాటు అందులో ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి నగదు బహుమతి మూమెంటో అందజేయడం వారిలో మరింత ఉత్సాహం వస్తుందని పేర్కొన్నారు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్



**కర్నూలు జిల్లా** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

## స్వయం ఉపాధితో కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలి:ఎమ్మెల్యే అమిలినేని



**అనంతపురం 05:** మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా తాము కూడా స్వయం ఉపాధి ద్వారా కుటుంబానికి ఆర్థికంగా తోడుగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఉచిత కుట్టు మిషన్ కూడా అందిస్తోందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు.మార్కెట్ యార్డులో బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బీసీ కార్పొరేషన్ సిబ్బంది టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభించారు గతంలో ఇక్కడ 1500 మందికి ఉచిత డీఎస్సీ శిక్షణ,దాదాపు 800 మందికి పైగా మహిళలకు బ్యూటిషియన్ టైలరింగ్ శిక్షణ కూడా ఇచ్చారని ఇచ్చి వారికి అవసరమైన కిట్లు, కుట్టు మిషన్లు అందించామని ఎమ్మెల్యే అమిలినేని తెలిపారుఇక్కడ శిక్షణ తీసుకునే మహిళలు చక్కగా నేర్చుకుని మీ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు.ం

## పారిశుధ్యం లోపిస్తే తనిఖీదారులదే బాధ్యత

**కర్నూలు నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**



**కర్నూలు జిల్లా** నగరంలో ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత శానిటేషన్ డివిజన్ తనిఖీదారుడిదే బాధ్యత వహించాల్సి ఉంటుందని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. గురువారం ఆయన శరీన్ నగర్‌లో పారిశుద్ధ్య పనులను అకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు రాకుండా సక్రమంగా నిర్వహించాలని, తనిఖీదారులు, కార్యదర్శులు నిత్యం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఉండాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో, పురమిత్ర యాప్‌లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు

## వనం మనం కార్యక్రమంలో మొక్కలు నాటిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్



**పత్తికొండ** పత్తికొండ మండలం కోతిరాళ్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో వనం మనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ గారు మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు కాలుష్యం గ్లోబల్ వార్మింగ్ నుంచి భూమిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని అన్నారు. చెట్ల నాటడం వల్ల మంచి వర్షాలు కురుస్తాయని ఆ వర్షాల వల్ల కురిసిన నీటిని ఆదా చేయాలని అన్నారు. పర్యావరణం నుండి భూమిని కాపాడుకునేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడమే సరైన మార్గమన్నారు. మన భూమిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు చెట్లను నాటి పచ్చదనాన్ని పెంచాలని కోరుతున్నామన్నారు. గతంలో అశోకుడ చెట్లను నాటించడని మనం పుస్తకంలో చదువుకున్నాం అశోకుడు తర్వాత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అత్యధికంగా చెట్లను పెంచే కార్యక్రమాన్ని చేపట్టాడని అన్నారు. అశోకుడు ని చంద్రబాబు నాయుడు ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు వారానికి కనీసం పది మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు

## కరోనా పై అప్రమత్తంగా ఉండండి అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం 05** ఆదేశంఅనంతపురం తొలి కేసు నమోదు కావడంతో అంతటా అప్రమత్తం వైద్య మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యేప్రజలకు అవగాహన కల్పించాలని సూచన ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరిన ఎమ్మెల్యే డీఎంహెచ్ఓ సూపరింటెండెంట్ మున్సిపల్ కమిషనర్ 4 పంచాయతీల అధికారులకు పలు సూచనలునగరంలో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం ఉండకూదని ఆదేశం ప్రభుత్వాసుపత్రి కరోనా వార్డులు సిద్ధంగా ఉండాలన్న ఎమ్మెల్యే అవసరమైన పరికరాలు మందులు సిద్ధంగా ఉంచాలని ఆదేశం ఏవైనా అవసరం అయితే ఇండెంట్ పెట్టాలని సూచన వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి అన్ని సదుపాయాలు ఉండేలా చూస్తాం కరోనా పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలియజేశారు

## మన్యం జలాశయాల్లో భారీగా తగ్గిన నీరు



**అడ్డతీగల :06** ఏజెన్సీ ప్రాంతమైన అడ్డతీగల, రాజవొమ్మంగి, రంపచోడవరం, వై రామవరం పలు జలాశయాలు, వాగుల్లో నీరు గణనీయంగా తగ్గింది గతవారం ఈ ప్రాంతంలో అక్కడక్కడ వర్షాలు కురిసిన చెరువుల్లోకి నీరు పెద్దగా రాలేదని రైతులు తెలిపారు. అడ్డతీగల మద్ది గడ్డ, రాజవొమ్మంగి వట్టిగడ్డలతోపాటు రంపచోడవరం లో సూరంపాలెం, భూపతిపాలెం రిజర్వేయర్లు లో నీటి శాతం తగ్గిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు

## "మా" కే నామ్ సే ఏక్ " పేడ్" లాగావో.... అమ్మ పేరుతో ఒక మొక్క....

**ఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది..**
**11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలి..**
**కర్ణాటక బిజెపి శాసనసభ్యులు,**
**తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్...**




**పటాన్ చెరు** :మా కే నామ్ సే ఏక్ పేడ్ లాగావో... అమ్మ పేరుతో ఒక మొక్క... అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించు కుని ప్రధాని మోదీ పిలుపుమేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరు తమ మాతృమూర్తి పేరిట ఒక్క మొక్క నాటి , దాన్ని పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని బిజెపి కర్ణాటక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్ పిలుపునిచ్చారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేబీ నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం జిల్లా కార్య శాల జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధి:గా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవం తమైన , నిర్ణయాత్మక నాయకత్వంలో , వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో, ఎన్నో చారిత్రక విజయాల తో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం... సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.అందులో ముఖ్యంగా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం , 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని,పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన సూచించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మూగ జయ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాల పై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ , మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్ల మెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, ఎర్రబెల్లి సంపత్ రావు , గుర్రాల వెంకట్ రెడ్డి, కళ్లెం వాసుదేవ రెడ్డి ,వైద రామానుజం ,

## భూభారతి తో మీ భూ సమస్యలన్నీ పరిష్కారం

**- ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి**
**- రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు చర్యలు**
**- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**




**పటాన్ చెరు** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. గురువారం పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అంతకు ముందు గ్రామంలో మొక్కలను నాటారు. జిల్లా వ్యాప్తంగా పచ్చదనం పెంపొందించేందుకు విరివిగా మొక్కలు నాటలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి చట్టం అని అన్నారు. భూ భారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూ భారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టాన్ని, పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని అన్నారు. భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలో పారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూ భారతి పథకం ద్వారా భూసంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు తహశీల్దార్ రంగారావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడరాజన్న కోడెల మృతి పై రాష్ట్ర సీఎంతో చర్చించా

**ముఖ్యమంత్రి రాష్ట్రస్థాయి అధికారులను వెంటనే పంపినట్టు వివరణ**
**అనారోగ్యంతో కోడెలు మృతి చెందడం నా హృదయాన్ని కలచివేసింది**
**వేములవాడ తిప్పాపూర్ గోశాలలో అనారోగ్యంతో కోడెల మృతి**
**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శన**



**వేములవాడ:**వేములవాడ తిప్పాపూర్‌లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి అనుబంధంగా నడుస్తున్న గోశాలలో ఇటీవల కోడెల అనారోగ్యం, మరణాల ఘటనలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు. గోశాలను గురువారం ఆయన సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు.గోశాలలోని కోడెల ఆరోగ్య స్థితిపై వైద్య అధికారు లనుంచి పూర్తి సమాచారం సేకరించిన ఆయన మాట్లాడుతూ, ఇటీవల కొన్ని కోడెల మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన రాష్ట్రస్థాయి అధికారులను వెంటనే పంపినట్టు తెలిపారు.పశుసంవర్ధక శాఖ, జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో, ఇతర శాఖల అధికారులు సంయుక్తంగా గోశాల పరిస్థితులపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని వివరించారు. వర్షాకాలంలో చలి, తేమ వల్ల కొన్ని కోడెలకు లంపీ స్కిన్ వ్యాధి సోకినట్టు పశుసంవర్ధక శాఖ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే 16 మంది వైద్య సిబ్బంది నిరంతరం కోడెలను పర్యవేక్షిస్తూ, ఆరోగ్యానికి కావలసిన పచ్చిగడ్డి, పోషకాహారం అందజేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే అనారోగ్యంతో ఉన్న 18-20 కోడెలు కోలుకు న్నాయని,కోడెల మృతిపై భక్తులు, ప్రజలు అపోహలలో పడకుండా జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేశారు. భక్తులు సమర్పించే కొత్త కోడెలను 10 రోజుల క్వారంటైన్‌లో ఉంచే విధంగా చర్యలు చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు. ప్రభుత్వం వేములవాడలో మొయినాబాద్ తరహాలో ఆధునిక, విశాల గోశాల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించినట్టు విప్ పేర్కొన్నారు. కోడెల మొక్కు భక్తుల విశ్వాసానికి ప్రతీక అని పేర్కొంటూ, ఈ అంశంపై రాజకీయాలు చేయకుండా ఆలయ పరిరక్షణకు అందరూ కట్టుబడాలని సూచించారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తులు, ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు ఆహ్వానించామని, వాటిని పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకుంటామని విప్ తెలిపారు.

## కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని కి డిప్యూటీ సీఎమ్ పవన్ కళ్యాణ్ ఫోన్



**అనంతపురం 05:**అన్న క్షేమమే కదా రోడ్డు ప్రమాదం పై ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కు డిప్యూటీ సీఎమ్ ఫోన్‌లో పవన్ కళ్యాణ్ పరామర్శించారుపలువురు మంత్రులు ఎమ్మెల్యేలు ఫోన్ కాల్స్ కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబుకు నేటి ఉదయం భాగేపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగిన విషయం విదితమే ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని ఈ విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సియం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అమిలినేని సురేంద్ర బాబుకు ఫోన్ చేసారు అన్న క్షేమమే కదా అని రోడ్డు ప్రమాద విషయాలు కనుకున్నారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు నుండి కూడా భారీగా ఫోన్ కాల్స్ చేసి ఎమ్మెల్యే ని పరామర్శిస్తున్నారు.అమిలినేని అందరివారు అని అందులో మంచివారు అనే బ్రాండ్ ఉండడం తో రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ఒక్కసారిగా కుటుంబ సభ్యులు కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలు,అభిమానులు శ్రేయోభిలాసులు, ఉలిక్కి పడ్డారని మొదట్లో ఎటువంటి ప్రమాదం జరగలేదని ఊపిరి పీల్చుకున్నారు

## కౌలు రైతులందరికీ గ్రామ సబల ద్వారా సి సి ఆర్ సి ఇవ్వాలి రైతు నిబంధనలు తీసివేయాలి జిల్లా కౌలు రైతు సంఘం వ్యవసాయ కార్మిక డిమాండ్



**అనంతపురం 05**వజ్ర కరూరు కౌలు రైతులు తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ రంగారెడ్డి జిల్లా నాయకులు వెంకటేష్ వ్యవసాయ కార్మికు సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షుడు విరుపాక్షి మాట్లాడుతూ కౌలు రైతులు ఎకరాకు ముందస్తు గుత్త 50 వేల రూపాయలు చెల్లించి పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తూ ప్రజలకు ఆహార ధాన్యాలు కొరతను తీరుస్తున్నారు ఎలాంటి కౌలు రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి రక్షణ లేదు అందువలన వెంటనే ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలను పరిష్కరించి కౌలు రైతులకు అండగా ఉండాలని కోరుచున్నాము వీరికి రైతు అనుమతి తప్పనిసరి చేస్తూ చేసిన సి సి ఆర్ సి 2019 చట్టం కౌలు రైతు ల పాలిట శాపంగా మారింది అలాగే సిసిఆర్సి కార్డు లేనందువలన ప్రభుత్వ రికార్డులో కౌలు రైతుల పేరు కుండా కాన రాలేదు పురుగులు మందులు విత్తనాలు పండిన పంటకు మార్కెట్ సౌకర్యం గిట్టుబాటు ధర కల్పించాలి ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు షరతులు లేకుండా గ్రామ పంచనామ ఆధారంగా పది లక్షలు ఎక్స్ గ్రే షి యా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నావ్ నూతన కౌలు చట్టం అమలు చేసే కౌలు రైతులందరికీ గ్రామ సభల ద్వారా సిసిఆర్సి ఇవ్వాలి రైతు నిబంధన తీసివేయాలి కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ 20000 వే. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి సిసిఆర్సి ఉన్న కౌలు రైతులందరికీ సబ్సిడీ ఇత్తనాలు పురుగు మందులు బ్యాంకు ద్వారా పంట రుణాలు ఇవ్వాలి ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు ఎటువంటి షరతులు లేకుండా 10 లక్షలు పరిహారం ఇవ్వాలి పండిన పంటలకు మార్కెట్ సౌకర్యం కల్పించి గిట్టుబాటు ధర కల్పించాలి భూమిలేని నిరుపేదలకు కౌలుకి ఇవ్వాలి దేవాలయ భూముల్లో సాగులో గతం నుండి ఉన్న వారసులకే కౌలుకి ఇవ్వాలి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు సురేష్ మండల్ నాయకులు సుంకన్న బి చెన్నయ్య బి సుంకన్న సీనా ధనంజయ పెద్దన్న గౌరమ్మ సుధాకర దండోరా నాయకులు బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్



**అనంతపురం : 05** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం శింగనమల మండలం బండమీద పల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ మరియు వన మహోత్సవ కార్యక్రమాన్ని శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు బండమీద పల్లి గ్రామంలోని హై స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాయల రమణ యాదవ్ చెన్నయ్య ప్రతాప్ ఫీల్డ్ అసిస్టెంట్ వంశీ ఉపాధి హామీ సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రెస్ అకాడమీ లక్ష్యం

**రాజంపేట ప్రెస్ క్లబ్ ను అందుబాటులోకి తీసుకొస్తాం**
**ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ సురేష్ కుమార్**

**రాజంపేట జూన్ 5:**రాజంపేట జర్నలిస్టుల సంక్షేమమే ఏపీ ప్రెస్ అకాడమీ లక్ష్యమని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. గురువారం విజయవాడ మొగల్రాజపురం సి రాఘవాచారి ప్రెస్ అకాడమీ కార్యాలయంలో పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ప్రెస్ అకాడమీ అభివృద్ధికి ప్రత్యేక బాటలు వేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాత్రికేయులకు శిక్షణా తరగతులు నిర్వహించి జర్నలిజంపై అవగాహన కల్పిస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్, ఇంటి స్థలాలను



అందజేస్తామన్నారు.ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల ఉద్దేశించి మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాల పరిధిలో జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని కొనియాడారు. గత కొంత కాలం నుండి నిర్మాణ దశలోనే ఆగిపోయిన రాజంపేట ప్రెస్ క్లబ్ ను అందుబాటులోకి తీసుకురావాలని రాజంపేట ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు భాస్కర్ ప్రెస్ అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ త్వరలోనే అందు బాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తాం అన్నారు.రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టుల అభివృద్ధికి ప్రమాళికలు సిద్ధం చేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్,ఏపీయూడబ్ల్యూజే తాలూకా అధ్యక్షులు ఇండ్లూరి చిన్న వెంకటరెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కళాంజలి అప్పారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండ్ల శ్రీహరి,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంద శివయ్య, నియోజకవర్గ కమిటీ సభ్యులు కొమ్మినేని మధుసూదన్, చామంచి వెంకటసుబ్బయ్య, పొగట తోటి శివ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ప్రకారం ఎరువులు ,విత్తనాల విక్రయం::
# రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలి**
**సేల్స్, స్టాక్ రిజిస్టర్ లలో తేడా ఉన్న శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ అమ్మకాల నిలిపివేతకు నోటీసులు జారీ**
**రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి**
**నకిలీ విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటాం**
**వేములవాడ పట్టణంలోని ఎరువులు విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**వేములవాడ:**జిల్లాలో ఎరువులు ,విత్తనాలు నిబం ధనలు ప్రకారం విక్రయించాలని సంబంధిత అధికారుల ను, విక్రయదారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశిం చారు.గురువారం వేములవాడ పట్టణంలోని హనుమాన్ ఎంట ర్ప్రైజెస్ విత్తనాలు, శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువులు విత్తనాలు విక్రయ దుకాణాలను , గోదాములను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



ఝ,పట్టణంలోనే దుకాణాల్లో విత్తనాలను పరి శీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ ఎరువులు దుకాణం లోని సేల్స్ రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాంను తనిఖీ చేయగా రిజిస్టర్ల ప్రకారం గోదాము లో ఎరువులు లేనట్లు గమనించి సదరు దుకాణంలో అమ్మకాల నిలిపివేతకు నోటీసులు జారీ చేయవలసిందిగా తెలిపారు. సదరు నోటీసులకు సరైన సంజాయిషీ సమర్పించని యెడల ఈ షాపును సీజ్ చేయవలసిందిగా వ్యవసాయ అధికారిని ఆదేశించారు.నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని,కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటా యని విక్రయ యజమానులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి ::
# రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**భూభారతి చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం**
**జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ**
**మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు**
**వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట లోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**వేములవాడ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. గురువారం కలెక్టర్ వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట రైతు వేదికలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం



జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ సదస్సుల్లో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు.ప్రజలకు, అధికారుల కు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు..మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు.సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అబుబాకర్ , సంబంధిత అధికారులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ఒక ఆపరేషన్ కాదు... ఒక భావోద్వేగానికి రూపం...
# బాధితుల పట్ల బాధ్యతకు సంకేతం....

**ఇండియన్ ఆర్మీ పవర్ ఏంటో, యుద్ధం భయం ఏమిటో పాకిస్తాన్ రుచి చూసింది..**
**మన శక్తి ప్రపంచానికి తెలిసింది..**
**అంతర్జాతీయ వ్యవహారాల , టీవీ విశ్లేషకులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గిరిధర్ మామిడి....**

**వేములవాడ:** ఆపరేషన్ సిందూర్ అనే పేరుకు ఉన్న అర్థం అత్యంత భావోద్వేగపూరితమైనదని, ఈ పేరును ఎంపిక చేయడంలో భారత ప్రభుత్వం చూపిన సామాజిక స్పర్శ, మానవీయ దృక్పథం, న్యాయం పట్ల ఉన్న నిబద్ధత స్పష్టంగా కనిపిస్తాయని , అందుకే ఆపరేషన్ సింధూరం ఒక ఆపరేషన్ కాదని, ఒక భావోద్వేగానికి రూపం , బాధితుల పట్ల బాధ్యతకు సంకేతం లాంటిదని అంతర్జాతీయ వ్యవహారాల , టీవీ విశ్లేషకులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గిరిధర్ మామిడి అన్నారు. ప్రజ్ఞాభారతి, వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ (సీజ్ ఫైర్) అంశంపై కరీంనగర్లోని వైశ్య భవన్లో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరు వెనుక ఉన్న గాఢమైన భావన ను ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. 'సిందూర్' అంటే భారత సాంప్రదాయంలో ఒక మహిళ భర్త బతికివున్న ప్రతీక కు నిదర్శనం లాంటిదని,.అది ఆమె గౌరవాని కి,భద్రతకు,భార్యగా ఉన్న స్థానానికి చిహ్నంగావ్యవహరించబడు తుందన్నారు. పహల్గామ్ లో ఉగ్రవాదులు కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకుని 26 మందిని అత్యంత కిరాతకంగా హత్య చేయడం వలన, అనేక మంది స్త్రీలు ఒక్కసారిగా వితంతువుల యి , సింధూరం కోల్పోయినవారయ్యారన్నారు. ఈ విషాదంలో మహిళలకు



జరిగిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ, ఆపరేషన్ సిందూర్ అనే పేరు ఎంపిక చేశారని తెలిపారు.ఇది కేవలం సైనిక ప్రతీకార చర్యకే కాదు, ఒక సాంఘిక న్యాయం కోసం భారత సైన్యం చేసిన ప్రయత్నానికి గుర్తు లాంటిదన్నారు. దీనివల్ల దేశం మొత్తానికి, ముఖ్యంగా బాధిత మహిళలకు , ఒక భద్రతా భరోసా ఇచ్చే ప్రయత్నం జరిగిందన్నారు. భారత సైన్యం బాధితులను మరచిపోకుండా వారికోసం నిలబడుతున్న తీరును చూసి దేశం మొత్తం గర్వపడుతుందన్నారు. భారతదేశ – పాక్ యుద్ధ వాతావరణ నేపథ్యంలో ముఖ్యంగా మన ఆయుధ సంపత్తి అందరినీఅబ్బురపరిచాయన్నారు. పాకిస్తాన్లో ఉన్న తీవ్రవాద స్థావరాలన్నీ కచ్చితత్వంతో నేలమట్టం చేసిన ఘనత ఇండియన్ ఆర్మీకి దక్కుతుందన్నారు. అందుకే దేశంలో అందరి నోటా "సెల్యూట్ టు ఇండియన్ ఆర్మీ "అని ఒకే మాట వినిపించిందన్నారు. అమెరికా ఆఫ్ఘనిస్తాన్ పై దశాబ్దాలు యుద్ధం చేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేకపోయిందని, రష్యా ఉక్రెయిన్ పై మూడు సంవత్సరాలుగా యుద్ధం చేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేక పోయిందన్నారు. టర్కీ, చైనా లాంటి దేశాలు దొంగ చాటుగా పాకిస్తాన్కు అన్ని విధాలా సహకరించిన భారత్ ఆపరేషన్ సింధూర్ తో కేవలం 25 నిమిషాల ట్రయల్ వార్ మాత్రం చూపించి పాకిస్తాన్నీ అష్టదిగ్బంధనం చేసి కంట్రోల్లోకి తెచ్చి,కాలభైరానికి వచ్చేటట్లు చేసిందన్నారు. యుద్ధంలో ప్రాణాలకు తెగించి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించిన భారతదేశ త్రివిధ దళాలకు అశేష పనితీరుపై సర్వత్ర అభినం దనలు , విజయ నీరాజనాలు వెల్లువత్తాయ అన్నారు. సీజ్ ఫైర్ విషయంలో భారతదేశం వ్యూహాత్మకంగా వ్యవహరించిందన్నారు. రాజు అంటే శత్రువులను చంపడమే కాదు తన దేశాన్ని ఎలా రక్షించుకోవాలన్నా రాజనీతి తెలిసి ఉండాలని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ప్రపంచానికి దేశం యొక్క శక్తి సామర్థ్యాలను చూపించి , మెప్పించి ఒకింత ఉలికిపాటు గురి చేయగలిగే లాజిక్ తెలిసి ఉండాలని, సంవత్సరాలు యుద్ధం చేసి తన దేశ ఆర్థిక వ్యవస్థను మానసిక స్థితిని దిగజార్చకుండా, తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో గెలుపును అందుకోగలిగే బుద్ధి కుశలత ఉండాలని తెలిపారు. అలాంటి దిశలోనే భారత ప్రభుత్వం నడిచిందని, మన శక్తి ప్రపంచానికి తెలిసేలా చాటి చెప్పారన్నారు. యుద్ధం ముగియలేదని ఇది తాత్కాలిక విరామమే న్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజ్ఞాభారతి అధ్యక్షులు సముద్రాల నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , రాష్ట్ర బాధ్యులు ఎల్ రాజా భాస్కర్ రెడ్డి, సీఏ నిరంజనా చారి , కార్య దర్శి మందల నగేష్ రెడ్డి, వైశ్య సేవ కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్, కార్యదర్శి పెద్ది విద్యాసాగర్, సత్యనారాయణ రెడ్డి, మురళి

# రెండు బైక్ లు ఢీ కొని లారీ కింద పడి ఒకరు మృతి



**తాడపత్రి 05** గుత్తి – తాడిపత్రి రోడ్డు లోని జంగాల కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో లారీ కింద పడి యాడికి కొట్టాల పల్లికి చెందిన శివరామి రెడ్డి మృతి చెందాడు. ముగ్గురు గాయాలతో బయట పడ్డారు

# పర్యావరణ పరిరక్షణ కోసం ర్యాలీ...




**వేములవాడ:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని స్వదేశీ జాగరన్ మంచ్,వాకర్స్ ఆధ్వర్యంలో గురువారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్లో పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన ర్యాలీ నిర్వహించారు.. ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా వచ్చే వివిధ రకాల వ్యాధులు మానవ మనగడకే ప్రమాదకరమని, అలాగే చెట్లను నాటిపచ్చదనాన్ని పెంపొందించుకుంటే పర్యావరణాన్ని కాపాడవచ్చని వారు ఈ సందర్భంగా తెలిపారు .. ఈ సందర్భంగా స్టేడియం లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ కార్య క్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సిఏ హరీష్ బాబు , వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గుడిపాటి రమణారెడ్డి, అన్నమనేని సుధాకర్ రావు ,డాక్టర్ అమర్నాథ్ పెంచాల కిషన్ రావు, హార్ట్ ఫీట్ వాకర అసోసియేషన్ ప్రవీణ్ ,యోగా కోచ్ కిష్టయ్య, శ్రీరామ మహర్షి ,యోగ గురువు కుమార్ మహర్షి , పెద్ద సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

# హజ్రత్ ఇబ్రాహీం.. ఇస్మాయిల్ అలైహివ సలాంలా స్మృతి చిహ్నామే బక్రీద్

**(ఈనెల 7న ఈదుల్ అజ్హా బక్రీద్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక వ్యాసం)**



ఎన్నో అందాలు, అద్భుతాలతో సుందర స్వరూపంతో కళకళలాడే ఈ ప్రపంచం నిజానికి పరీక్షాస్థలం. మానవ సమాజ సాఫల్యం కోసం పనిచేసే వారికి, గళమెత్తే వారికి ఇక్కడ అడుగడుగునా పరీక్షలు ఎదురైనా, ఎన్ని కష్టాల పర్వతాలు విరుచుకుపడినా, అదరక, బెదరక చెక్కుచెదరని మనోనిబ్బరంతో ఇసుమంతైనా సడలని ఆత్మ విశ్వాసంతో మొక్కవోని ధైర్యస్థయిర్యాలతో ఏటికి ఎదురీదుతూ ముందుకు సాగిన వారే విజయకేతనాన్ని ఎగురవేయగలరని మానవ చరిత్ర సాక్ష్యం పలుకుతుంది. మానవ ఇతిహాసంలో కనీవినీ ఎరుగని ఇలాంటి ఓ పరీక్ష సంఘటన దాదాపు ఐదువేల ఏండ్ల క్రితం సంభవించింది.మానవ చరిత్రలో ఎవరు ఎదుర్కొన టువంటి పరీక్షను హజ్రత్ ఇబ్రహీం అలైహివ సలాం ఎదుర్కొన్నారు. కన్నతండ్రి ఆయన్ని ఇంట్లోంచి గెంటేశాడు. ఊరివాళ్ళు తరిమేశారు. చివరికి పాలకులు కూడా అగ్నిపరీక్ష పెట్టి దేశ బహిష్కరణ చేశారు. ఇంతకూ ఇబ్రహీం చేసిన నేరమేమిటి తాతముత్తాతల కాలం నుంచి వస్తున్న దురాచారాలను ఎదిరించాడు. అన్యాయాలను ప్రశ్నించాడు. అక్రమాలకు ఎదురుతిరిగాడు. బహు దైవారాధన, విగ్రహారాధన పాపమని చాటాడు. బలహీనవర్గాల గుండె గొంతుకగా మారాడు. అంటరానితనం సామాజిక నేరమన్నాడు. పుట్టుకతో ఎవరూ ఉన్నతులు, నీచులు కారని మానవులంతా సమానమేనని ప్రకటించాడు. పాలకుల అణిచివేత, పక్షపాతం, అధికార దర్పాన్ని నిర్భయంగా ప్రశ్నించాడు. కుల మతాలు, ప్రాంతీయ అసమానతలు, భాషా భేదాలు, లింగభేదాలు, రంగు రూపు లాంటి సమస్త వ్యత్యాసాలకు అతీతంగా మానవులందరికీ సమాన న్యాయం కావాలని నినదించాడు. వీటన్నింటికి ఇబ్రహీం కన్నతండ్రి అజర్ సహించలేక పోయాడు. సమాజం హర్షించలేక పోయింది. పాలకులు జీర్ణించుకోలేకపోయారు.ఎంతమంది ఎన్ని కష్టాలు పెట్టినా అల్లాపై భారంవేసి స్థిరచిత్తంతో ముందుకు సాగారు. ఈ కష్టాల కడగండ్లన్ని ఇబ్రహీం వజ్ర సంకల్పం ముందు వెలవెలబోయాయి. ఏ పరీక్ష అయినా ఆయనను సన్మార్గం నుంచి ఇసుమంతైనా కదిలించలేక పోయింది. మానవత్వాన్ని, దేవుని ఏకత్వాన్ని ప్రచారం చేస్తూ దేశదిమ్మరిగా కాలం గడుపుతూ సంకల్పించిన కార్యాన్ని హజ్రత్ ఇబ్రహీం సాధించారు. దైవ పరీక్షల్లో నెగ్గిన ప్రియ ప్రవక్తలు తర్వాత ఇబ్రహీంకు మరో పరీక్ష ఎదురైంది. ఈసారి మానవుల నుంచి, పాలకుల నుంచి కాదు. మానవుల యావత్తు ప్రకృతి సృష్టికర్త, పాలకులకె పాలకుడైన సర్వాధికారి విశ్వ ప్రభువు అల్లాహ్ నుంచి, తొలి పరీక్షలో భార్య, కొడుకు ఇస్మాయిల్ అలైసలాంను ఎలాంటి జన సంచారం లేని, నిర్జన ఎడారిలో వదిలేసి రమ్మని ఆదేశించాడు. అల్లాహ్ దైవాదేశ పాలనలో ప్రభువు ఆదేశాన్ని శిరసావహించి అలాంటి ఎడారి ప్రదేశంలో వదిలేసి వెళ్లారు. ఇబ్రహీం కనీసం గొంతు తడుపుకుందామంటే చుక్కనీరు దొరకని స్థితిలో, వారి సహన స్థైర్యాలకు దైవం పై అచంచల విశ్వాసానికి ప్రసన్నుడైన దైవం వారి ఆకలి దప్పులను సమానంగా తీర్చగల ఒక చెలిమెను ప్రత్యక్షపర్చాడు. నేడు యావత్తు ప్రపంచ ముస్లింలు తీర్థ జలంగా సేవిస్తున్న ఊటబావి నీటి పేరే 'జమ్– జమ్'. మానవజాతి ఇతిహాసం కనివిని ఎరుగని పరీక్ష. విశ్వాస పరాకాష్టకు అనుపమాన సంకేతం. ఈసారి కన్న కొడుకు దైవమార్గంలో త్యాగం చెయ్యామని అల్లాహ్ హజ్రత్ ఇబ్రహీంను ఆదేశిస్తాడు. ఈ దైవాజ్ఞకు హజ్రత్ ఇబ్రహీం సంతోషంగా తలదాల్చాడు. క్షణమాత్రం కూడా ఆలస్యం చేయకుండా తనకు 90 ఏళ్ల వయసులో కలిగిన ప్రియ కొడుకు ఇస్మాయిల్ మెడపై కత్తి పెట్టేశారు. ఇబ్రహీం దీంతో సమస్త కారుణ్యకడలి పొంగిపోయింది. తన ప్రియదాసుడు హజ్రత్ ఇబ్రహీం పట్ల ప్రసన్నత పతాకస్థాయిలో ప్రచురించింది.అప్పుడు విశ్వకారుణ్య మూర్తి అల్లాహ్ ఇలా అన్నారు.. నువ్వు స్వప్నంలో లీలామాత్రంగా చూసిన నా సూచనను నిజం చేసి చూపించావు. నీవు, నీ తనయుడు నా ఆజ్ఞపాలన కోసం మానసికంగా సిద్ధమైన క్షణంలోనే నేను మీతో ప్రసన్నుడయ్యాను. నా ఈ పరీక్షలో మీరిద్దరూ ఘనమైన ఉత్తీర్ణులయ్యారు. భౌతికకార్యంగా మిగిలిపోయిన బలి తతంగంతో నాకేమాత్రం నిమిత్తం లేదు. ఇప్పుడు మీ విశ్వాసం పరిపూర్ణతను సంతరించుకొని, నా ప్రతి ఆదేశ పాలనలో అది నిరూపితమైంది. ఈ శుభ సందర్భంగా మీ త్యాగనిరతికి చిహ్నంగా, గుర్తింపుగా స్వర్గం (జన్నత్) నుంచి పొట్టేలును పంపిస్తున్నాను అని పలికింది. అప్పుడు ఇస్మాయిల్ స్థానంలో స్వర్గ పొట్టేలు జిబాహ్ ఖుర్బానీ చేశారు ఇబ్రహీం అలైసలాం. ఈతండ్రి కొడుకులైన ఇబ్రహీం, ఇస్మాయిల్ అలైసలాంల దైవ త్యాగస్మరనే, త్యాగనిరతికి ప్రతీకగానే ప్రపంచవ్యాప్తంగా జిల్హాజ్ మాసంలో 10వ తేదీన యావత్తు ముస్లింలు ఈదుల్– అజ్హ బక్రీద్ పండుగను జరుపుకుంటారు. ఆ రోజే పవిత్ర మక్కా నగరంలో హజ్ ఆరాధన జరుగుతుంది. ప్రపంచ ముస్లింలు మక్కాలోని కాబా గృహం చుట్టూ తవాఫ్ (ప్రదిక్షణలు) చేస్తూ అల్లహ్ ప్రార్థనలు చేస్తూ వేడుకుంటూ, మంచి జీవన ఫలాలను అందించి, సన్మార్గంలో నడిపించాలని వేడుకుంటాడు.ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ (ఎం.ఎ..ఎంఫిల్)
ప్రిన్సిపాల్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి కరీంనగర్. అధ్యక్షులు మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్.

## తొక్కిసలాటపై పెల్లుబికిన ప్రజాగ్రహం.. ఐపీఎల్ ఛాంపియన్ ఆర్సీబీపై కేసు..!



ఐపీఎల్ ఛాంపియన్‌గా అవతరించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు బిగ్ షాక్. 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్ గెలుపొందిన ఆ జట్టు సంబురాల వేడుక విషాదాంతం కావడంతో ప్రజాగ్రహం పెల్లబికింది. దాంతో, పోలీసులు ఆర్సీబీ ఫ్రాంచైజీపై కేసు నమోదు చేశారు. చిన్నస్వామి స్టేడియం సమీపంలో బుధవారం జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతికి పరోక్షంగా ఆర్సీబీ యాజమాన్యం కూడా కారణమని ఫిర్యాదులో పేర్కొన్నారు పోలీసులు. యావత్ భారత దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన చిన్నస్వామి తొక్కిసలాటపై కర్నాటక ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించింది. పదకొండు మంది మరణానికి కారణమైన ఈ ఘటనపై విచారణ బాధ్యతలను జిల్లా మేజిస్ట్రేట్ జి.జగదీశకు అప్పగించింది. తొక్కసలాటపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించిన మేజిస్ట్రేట్ గురువారం ఆర్సీబీ, కర్నాటక క్రికెట్ సంఘం ఈవెంట్ ఆర్గనైజేషన్ డీఎన్ఏ ఎంటైర్‌టైన్‌మెంట్‌కు నోటీసులు పంపిస్తామని తెలిపారు. అయితే.. బెంగళూరు పోలీసులు ఘటనను సుమోటోగా స్వీకరించి ఆర్సీబీ యాజమాన్యంపై, కేసీఏపై కేసు పెట్టారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 105తో పాటు మరో ఐదు సెక్షన్ల కింద ఆర్సీబీ, కేసీఏ, ఈవెంట్ సంస్థపై కేసు పెట్టారు పోలీసులు.

## తొక్కిసలాట.. మీడియా ముందు కన్నీటిపర్యంతమైన డీకే శివకుమార్



బెంగళూరులో ఆర్‌సీబీ జట్టు విజయోత్సవ కార్యక్రమం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన కన్నీటి పర్యంతమయ్యారు.'తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారిలో 15 ఏళ్ల టీనేజీ పిల్లలు కూడా ఉన్నారు. మృతుల్లో కనీసం 10 మందిని దగ్గరగా చూశా. ఈ బాధను తట్టుకోవడం ఏ కుటుంబం వల్లా కాదు. ఓ తల్లి తన కుమారుడి మృతదేహాన్ని పోస్టుమార్టం చేయకుండానే ఇవ్వాలని కోరారు. కానీ అది చట్టపరమైన ప్రక్రియ' అంటూ డీకే కన్నీరు పెట్టుకున్నారు.ఇక ఇదే సమావేశంలో నిన్న స్టేడియం వద్ద పరిస్థితి గురించి కూడా డీకే శివకుమార్ మాట్లాడారు. పరిస్థితి క్షణాల్లోనే చేయిదాటిపోయినట్లు చెప్పారు. 'పోలీసు కమిషనర్ వెంటనే నన్ను సంప్రదించి జరిగిన విషయం చెప్పారు. అప్పటికే ఒకరిద్దరు చనిపోయారని చెప్పారు. కార్యక్రమాన్ని పది నిమిషాల్లో ముగించేయాలని ఆయన నన్ను కోరారు. అందుకే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేశాం' అని డీకే వెల్లడించారు.

## ఘనంగా క్రికెటర్ కుల్‌దీప్ యాదవ్ ఎంగేజ్మెంట్

భారత స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నాడు. తన చిన్ననాటి స్నేహితురాలైన వంశికను వివాహం చేసుకోబోతున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం వీరి ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. లఖ్నోలో జరిగిన భారత స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నాడు. తన చిన్ననాటి స్నేహితురాలైన వంశికను వివాహం చేసుకోబోతున్నాడు.నిశ్చితార్థ వేడుకలో స్నేహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో కాబోయే కొత్త జంట ఉంగరాలు మార్చుకుంది. ఇక వీరి వివాహం త్వరలోనే జరగనున్నట్లు తెలుస్తోంది.



## భారత నెట్‌బాల్ జట్టుకు లితిశ, యశశ్రీ

**హైదరాబాద్, ఆట ప్రతినిధి:** ఈనెల 5 నుంచి 8వ తేదీ వరకు జరిగే హంకాంగ్ కప్ 2025 టోర్నీలో పోటీపడే భారత నెట్‌బాల్ జట్టుకు తెలంగాణ నుంచి గౌరి లితిశ, యెరువా యశశ్రీ ఎంపికయ్యారు. జాతీయస్థాయిలో నిలకడగా రాణిస్తున్న వీరిద్దరు భారత్ తరపున బరిలోకి దిగనున్నారు. వీరితో పాటు రాష్ట్ర నెట్‌బాల్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు విక్రమ్‌ఆదిత్యారెడ్డి భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించనున్నాడు. రాష్ట్రం నుంచి ఇద్దరు ప్లేయర్లతో పాటు కోచ్ ఎంపిక కావడం ఇదే తొలిసారి అని అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




## తొలి టెస్టుకు అట్కిన్సన్ అనుమానమే!

**లండన్:** ఈనెల 20 నుంచి స్వదేశంలో భారత్‌తో జరుగబోయే ఐదు టెస్టుల సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ బౌలర్లు వరుసగా గాయాల బారిన పడుతున్నారు. ఇప్పటికే ఆ జట్టు పేసర్లు మార్క్ వుడ్, ఒలీ స్టోన్ గాయాలతో సతమతమవుతుండగా తాజాగా మరో బౌలర్ గస్ అట్కిన్సన్ కూడా తొడ కండరాల గాయంతో భారత్‌తో తొలి టెస్టులో ఆడేది అనుమానంగానే ఉంది. ఇటీవలే జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్టులో గాయపడ్డ అట్కిన్సన్.. పూర్తిస్థాయిలో కోలుకోవడానికి మరో మూడు వారాల కంటే ఎక్కువ సమయం పట్టే అవకాశమున్నట్టు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) వర్గాలు తెలిపాయి.




## రెండో రౌండ్‌కు కరుణాకరన్ జోడీ

**జకర్తా:** ఇండోనేషియా ఓపెన్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్య వరియత్ సంచలనం సృష్టించారు. బుధవారం జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత ద్వయం.. 15-21, 21-16, 21-17తో ప్రపంచ ఆరో సీడ్ చైనీస్ తైపీ జోడీ యీ హాంగ్ వీ-నికోల్ గొంజాలెస్‌కు షాకిచ్చారు. కానీ ఇదే విభాగంలో తలపడ్డ తనీషా క్రాస్టో-ధృవ్ కపిల, రోహన్-రుత్విక, అషిత్-అమృత జోడీలు నిరాశపరిచాయి. మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపీచంద్-త్రిసా జాలీ ద్వయం.. 21-14, 22-20తో పొలిన బుహ్రోవా-కంటెమిర్ (ఉక్రెయిన్)ను ఓడించారు.



## జట్టుకోసం ఏం చేయాలో తెలిసింది.. వచ్చే సీజన్ ఫైనల్లో ఆడాలని ఉంది

కొత్త ఛాంపియన్ అవతరించడంతో ఐపీఎల్ 18వ సీజన్ జూన్ 3న ముగిసింది. కానీ, అద్భుత బ్యాటింగ్‌తో అలరించిన కొందరు కుర్రాళ్ల ఆటను మరోసారి చూడాలని అభిమానులు కోరుకుంటున్నారు. అందులో వైభవ్ సూర్యవంశీ పేరు కచ్చితంగా ఉంటుంది. 35 బంతుల్లోనే శతకంతో.. ఈలీగ్ చరిత్రను తిరగరాసిన ఈ కుర్రాడి విధ్వంసం మాత్రం ఇప్పటికీ అభిమానుల కళ్లముందు మెదులుతోంది. 14 ఏళ్ల వయసులోనే రికార్డు సెంచరీతో అందర్ని ఆశ్చర్యపరిచిన వైభవ్.. ఇకపై టీమిండియా జెర్సీతో చెలరేగనున్నాడు. అండర్ 19 జట్టుకు ఎంపికైన ఈ చిచ్చరపిడుగు వచ్చే ఐపీఎల్ సీజన్‌లో తన ఆట డబుల్ డోస్‌లో ఉంటుందని తెలిపాడు.



## సీఐడీ అడిషనల్ డీజీపీగా చారు సిన్హా.. అదనంగా షీటీమ్స్ బాధ్యతలు



తెలంగాణ సీఐడీ, అడిషనల్ డీజీపీగా ఐపీఎస్ అధికారిణి చారు సిన్హా బాధ్యతలు చేపట్టారు. 1996 బ్యాచ్ ఐపీఎస్ అయిన ఆమె గురు వారం నేరపరిశోధన విభాగం అదనపు డిప్యూటీ జనరల్‌గా పగ్గాలు అందుకున్నారు. ఏడేళ్ల తర్వాత మళ్లీ చారు సిన్హా మళ్లీ తెలంగా ణలో విధులు నిర్వర్తించనున్నారు. ఇంతకు ముందు ఆమె సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ లో కీలక హెూదాలో ఏడేళ్లు సేవలందిం చారు. ఈ సమయంలో ఆమె బిహార్, జమ్మూ కశ్మీర్ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించా రు.సీఆర్‌పీఎఫ్‌లోని నాలుగు సెక్టర్ల కు, దక్షిణాది విభాగానికి బాస్‌గా పని చేసిన తొలి ఐపీఎస్ ఆఫీసర్ తనే కావడం విశేషం. చేరిన చారు సిన్హా మరికొన్ని అదనపు బాధ్యతలను కూడా నిర్వహించ నున్నారు. మహిళల భద్రత, షీ టీమ్స్, భరోసా కేంద్రాలకు ఆమె పూర్తి స్థాయి ఏజీడీపీగా కొనసాగనున్నారు.

## ఈసారీ రెండో రౌండ్‌లోనే.. వరుసగా నిరాశపరుస్తున్న తెలుగుతేజం..!

ఒలింపిక్ విజేత పీవీ సింధు కు మరోసారి నిరాశే మిగలింది. ఈ సీజన్‌లో ఒక్క టైటిల్ అయినా గెలవాలనే కసితో ఉన్న ఆమె మరోసారి రెండో రౌండ్ దాటలేకపోయింది. ఈమధ్యే మలేషియా మాస్టర్స్‌లో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత షట్లర్.. ఇండోనేషియా ఓపెన్ లోనూ ఉసూరుమని పించింది.ఒలింపిక్ విజేత పీవీ సింధు కు మరోసారి నిరాశే మిగలింది. ఈ సీజన్‌లో ఒక్క టైటిల్ అయినా గెలవాలనే కసితో ఉన్న ఆమె ఇండోనేషియా ఓపెన్ లోనూ ఉసూరుమనిపి ంచింది. గెలవాల్సిన మ్యాచ్‌లో పట్టుకోల్పోయి రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది.తొలి రౌండ్‌లో చిరకాల ప్రత్యర్థి నొజొమి ఒకుహరకు చెక్ పెట్టిన సింధు.. రెండో రౌండ్‌లో అదే దూకుడును కనబరచలేక పోయింది. గురువారం ఉత్కంఠగా సాగిన పోరులో వరల్డ్ నంబర్ 8 పోర్నాపవీ చొచువాంగ్ (థాయ్‌లాండ్) చేతిలో సింధు కంగుతిన్నది. తొలి సెట్‌ను గెలుచుకున్న తర్వాత ప్రత్యర్థికి అవకాశం ఇచ్చి వెనకబడింది. 78 నిమిషాల పాటు సాగిన పోరులో 22-20, 1021, 18-21తోసింధు పరాజయం మూటగట్టుకుంది.



# విజేతలకు సన్మానం

**విధాన సౌధలో సన్మానించిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం చిన్నస్వామిలో ముగిసిన వేడుకలు**




**బెంగళూరు:** 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఐపీఎల్‌లో తొలి ట్రోఫీ గెలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టుకు బెంగళూరులో అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. తమ కప్పు కలను నెరవేర్చిన ఆటగాళ్లకు బెంగళూరు అభిమానులు ఆత్మీయ స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి మొదలుకుంటే బెంగళూరు నడిబొడ్డున ఉన్న విధాన సౌధ దాకా రజత్ పటీదార్ అండ్ కో.కు బ్రహ్మరథం పట్టారు. బుధవారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో బెంగళూరుకు చేరుకున్న ఆర్‌సీబీ ఆటగాళ్లను కర్నాటక ప్రభుత్వం విధాన సౌధ వద్ద ఘనంగా సత్కరించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో పాటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆర్‌సీబీ ఆటగాళ్లను సన్మానించారు. అంతకంటే ముందు శివకుమార్.. తన కారులో ఆర్‌సీబీ జెండా చేతబూని.. విమానాశ్రయానికి వెళ్లి మరీ ఆటగాళ్లందరికీ సాదర స్వాగతం పలికారు. విధాన సౌధలో సీఎంతో ప్రత్యేక సమావేశమైన ఆటగాళ్లు.. కొద్దిసేపు విరామం తర్వాత అక్కడే ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి వచ్చి ప్రభుత్వ సన్మానాన్ని స్వీకరించారు. వేలాది మంది అభిమానుల సమక్షంలో సీఎం, డిప్యూటీ సీఎం ఆర్‌సీబీ క్రికెటర్లకు శాలువాలు కప్పుతూ సంప్రదాయక మైసూర్ తలపాగాలు పెడుతూ మెమొంటోలను అందజేశారు. విజయయాత్ర రద్దు సాయంత్రం 5 గంటలకు విధానసౌధలో కార్యక్రమం ముగియగా ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆర్‌సీబీ ఆటగాళ్లు విజయయాత్ర చేసుకుంటూ చిన్నస్వామి స్టేడియానికి వెళ్లాల్సి ఉండగా% అప్పటికే అక్కడ తొక్కిసలాట జరిగిందన్న వార్తలు బయటకు రావడంతో ఓపెన్ బస్ పెరేడ్‌ను రద్దు చేశారు. ఆటగాళ్లను ప్రత్యేక బస్సులో చిన్నస్వామికి తీసుకొచ్చారు .ఇది మీ కోసమే: కోహ్లీ చిన్నస్వామిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోహ్లీ మాట్లాడుతూ.. "ఇది (ట్రోఫీ) మీ కోసం. ఆర్‌సీబీ విజయాలు, ఓటముల్లో మీరు మాకు అండగా నిలిచారు. ప్రపంచంలో ఏ ఫ్రాంచైజీకి కూడా ఇటువంటి ఫ్యాన్ బేస్ ఉండటం నేనైతే చూడలేదు. మీ అందరికీ కృతజ్ఞతలు' అని ముగించాడు. అతడు మాట్లాడే ముందు చిన్నస్వామి మొత్తం 'కోహ్లీ.. కోహ్లీ..' అంటూ హెూరెత్తిపోవడంతో కోహ్లీ కొద్దిసేపు ఆగి 'దయచేసి నన్ను మాట్లాడనివ్వండి' అని అభిమానులను కోరడం విశేషం. కోహ్లీ కంటే ముందు రజత్ మాట్లాడుతూ.. 'ఈ సీజన్ ఆరంభం నుంచి మేం ఏం చేయాలనేదానిపై పూర్తి స్పష్టతతో ఉన్నాం. మీ అందరూ (అభిమానులనుద్దేశిస్తూ) ఈ ట్రోఫీ విజేతలుగా అర్హులు' అని అన్నాడు. తొక్కిసలాట నేపథ్యంలో ఆర్‌సీబీ ఆటగాళ్లు పెద్దగా సంబురాలు లేకుండానే త్వరగా కార్యక్రమాన్నిముగించిఅక్కడ్నుంచివెళ్లిపోయారు

## అప్పుడు 16 మంది.. ఇప్పుడు 11 మంది..
## భారత క్రీడా చరిత్రలో అతిపెద్ద విషాదాలివే..!

భారత క్రీడా చరిత్రలో ఆర్సీబీ విక్టరీ పరేడ్ చీకటి రోజుగా మారిపోయింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఏకంగా 11 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 33 మంది తీవ్రంగా గాయపడ్డారు. మనదేశంలోని క్రీడా లోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన రెండో సంఘటన ఇది. అంతకుముందు అంటే.. 1980లో కోల్‌కతాలో రెండు ఫుట్‌బాల్ క్లబ్స్ ఫ్యాన్స్ మధ్య చెలరేగిన గొడవలకు 16 మంది బలయ్యారు. ఫుట్‌బాల్‌లో చిరకాల ప్రత్యర్థులు మోహన్ బగన్ ఈస్ట్ బెంగాల్మధ్య ఆగస్టు 16న జరిగిన మ్యాచ్‌ను ఇప్పటికీ మర్చిపోలేరు అభిమానులు. ఆ రోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌ను చూసేందుకు 70 వేల మంది వచ్చారు. అయితే.. మోహన్ బగన్ ఫుట్‌బాలర్ ఆర్సీబీ విజయోత్సవంలో జూన్ 4న బెంగళూరులో ఆర్సీబీ జట్టు విజయోత్సవ యాత్ర కూడా విషాదాంతమైంది. చిన్నస్వామికి పోటెత్తిన వాళ్లలో 11 మంది అసువులు బాశారు. వీళ్లలో నలుగురు మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. అసలేం జరిగిందంటే.. తొలిసారి ఐపీఎల్ విజేతగా అవతరించిన బెంగళూరు జట్టుకు చిన్నస్వామి స్టేడియంలో సన్మాన సభ ఏర్పాటు చేసింది కర్నాటక ప్రభుత్వం. అనంతరం భారీ ర్యాలీని ప్లాన్ చేశారు. అయితే.. అభిమానులు మైదానానికి పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పోలీసులు వాళ్లను అదుపు చేయలేకపోయారు. బిదేశ్ బసును ఈస్ట్ బెంగాల్ ఆటగాడుభారత క్రీడా చరిత్రలో ఆర్సీబీ విక్టరీ పరేడ్ చీకటి రోజుగా మారిపోయింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఏకంగా 11 మంది ప్రాణాలు కోల్పోయారు. దిలీప్ పలిత్ తోసేశాడు. అంతే.. ఇరుజట్ల ఫ్యాన్స్ గొడవకు దిగి రాళ్లు రువ్వుకున్నారు. పోలీసులు స్పందించే లోపే పరిస్థితి చేయి దాటగా 16 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదకరమైన సంఘటన జరిగి 45 ఏళ్లు కావొస్తోంది.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విశాల్‌కు భారీ షాక్.. లైకాకు రూ.21 కోట్ల అప్పు చెల్లించాలని మద్రాస్ హైకోర్టు ఆదేశం!




తమిళ నటుడు విశాల్, ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ మధ్య నడుస్తున్న వివాదంలో మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. లైకా ప్రొడక్షన్స్‌కు రూ.21.29 కోట్ల అప్పును 30% వడ్డీతో సహా తిరిగి ఆదేశించింది. అసలు ఏం జరిగిందంటే.. విశాల్ తన 'విశాల్ ఫిలిం ఫ్యాక్టరీ' కోసం ఫైనాన్షియర్ జి.ఎన్. అన్బు చెళియన్ 'గోపురం ఫిలిమ్స్' వద్ద రూ.21.29 కోట్లు అప్పుగా తీసుకున్నారు. ఈ అప్పును లైకా ప్రొడక్షన్స్ స్వీకరించి, విశాల్ తన అప్పు తీర్చే వరకు విశాల్ నిర్మించే సినిమా హక్కులన్నీ తమకు చెందే విధంగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అయితే, విశాల్ ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ.. వీరమై వాగై చూడమ్ (తెలుగులో సామాన్యుడు) అనే సినిమా హక్కులను లైకాకు బదులుగా ఇతర సంస్థలకు అమ్మాడని లైకా ప్రొడక్షన్స్ ఆరోపించింది. దీంతో 2022లో లైకా ప్రొడక్షన్స్ ఈ వివాదంపై మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. అయితే ఈ కేసును విచారించిన హైకోర్టు.. విశాల్ రూ.15 కోట్లు డిపాజిట్ చేయాలని, తన ఆస్తుల వివరాలను కోర్టుకు సమర్పించాలని హైకోర్టు సూచించింది. అయితే విశాల్ ఈ ఆదేశాలను పాటించకపోవడంతో, లైకా ప్రొడక్షన్స్ కోర్టు ధిక్కరణ కేసును దాఖలు చేసింది. దీనిపై కోర్టు విశాల్‌ను మందలించి, తన ఆస్తుల వివరాలను దాఖలు చేయాలని ఆదేశించింది. దీంతో విశాల్ తన వద్ద ఉన్న 3 కార్లు, ఒక బైక్, రెండు బ్యాంకు ఖాతాలకు సంబంధించిన పత్రాలతో పాటు ఇంటి లోన్ డాక్యుమెంట్లు సమర్పించారు. అయితే రెండున్నరేళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం, మద్రాస్ హైకోర్టు లైకా ప్రొడక్షన్స్‌కు అనుకూ లంగా తన తీర్పును వెల్లడించింది. దాదాపు రూ.21.29 కోట్ల అసలు మొత్తంతో పాటు 30 శాతం వడ్డీ, అలాగే న్యాయపరమైన ఖర్చులను కలిపి మొత్తం లైకాకు చెల్లించాలని నటుడు విశాల్‌ను ఆదేశించింది.

# ట్రావెల్ థ్రిల్లర్‌తో వస్తున్న వడివేలు, ఫహాద్ ఫాసిల్.. ఆకట్టుకుంటున్న 'మారీసన్' టీజర్



తమిళ హాస్యనటుడు వడివేలుమలయాళ స్టార్ హీరో ఫహాద్ ఫాసిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం మారీసన్ట్రావెల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు సుధీష్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ ఆర్.బి. చౌదరి నిర్మిస్తున్నాడు. కోవై సరళ, వివేక్ ప్రసన్న, సితార, పిఎల్ తేనప్పన్, లివింగ్‌స్టన్, రేణుక, శరవణ సుబ్బయ్య, కృష్ణ, హరిత, టెలిఫోన్ రాజా తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్‌ని 1957లో వచ్చిన క్లాసిక్ చిత్రం 'మాయాబజార్'లోని ఆహా ఇన్ప నిలావినిలే(లాహిరి లాహిరి లాహిరిలో) అనే పాటతో కట్ చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. వడివేలు, ఫహాద్ ఫాసిల్ అనుకోకుండా బైక్‌పై ప్రయాణం చేస్తూ ఆ ప్రయాణంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. 'మామన్నన్' చిత్రం తర్వాత ఈ ఇద్దరు నటులు కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు ప్రేక్షకులను ఆకట్టుకోగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచింది.

# ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్.. స్మశానంలో 2 వేల మందితో మెగా యాక్షన్ సీన్!




టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇదిలావుంటే ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి కీలక అప్‌డేట్ ఒకటికి బయటకు వచ్చింది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో జరుపుకుంటుండగా.. స్మశానంలో 2000 మంది జూనియర్ ఆర్టిస్ట్‌లతో ఒక భారీ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. తారక్ కెరీర్‌లో మునుపెన్నడూ చూడని విధంగా ఈ ఎపిసోడ్ ఉండబోతుందని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ అందిస్తున్నారు. ఈ సినిమా 2026 జూన్ 25న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.

# నా కన్నతల్లే నాకు కన్నప్ప.. 'మై కన్నప్ప స్టోరీ' అంటూ మోహన్‌బాబు ప్రత్యేక వీడియో



మంచు విష్ణు కథానాయకుడిగా నటించిన కన్నప్ప చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబుతో పాటు ప్రభాస్, అక్షయ్ కుమార్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మంచు విష్ణు మీ లైఫ్‌లో కన్నప్ప ఎవరో అంటూ ఒక వీడియోను పంచుకోండి అంటూ అభిమానులను కోరాడు. ఇందులో భాగంగా తాజాగా మోహన్ బాబు ఒక వీడియోను పంచుకున్నాడు. నా లైఫ్‌లో కన్నప్ప మా అమ్మే అంటూ ఒక వీడియోను పంచుకున్నాడు. ఒక అమాయకుడు, ఆటవికుడైన తిన్నడు(కన్నప్ప).. పరమేశ్వరుడికి తన కళ్లు ఇచ్చి చరిత్రలో కన్నప్పగా మిగిలిపోయాడు. అలాగే మన ఆకలిని తెలుసుకుని మనకు అన్నం పెట్టేది అమ్మ. మనకు ఏది కావాలంటే అది వారి శక్తికి మించి అమ్మానాన్నలు మనకు ఇస్తారు. నా దృష్టిలో మా అమ్మానాన్నలు కన్నప్పలు అని మోహన్ బాబు అన్నారు. మా అమ్మ పేరు లక్ష్మమ్మ. దురదృష్టవశాత్తు ఆమెకు పుట్టుకతోనే రెండు చెవులు వినిపించేవి కాదు. ఆ మహాతల్లికి పరమేశ్వరుడు ఐదుగురు సంతానాన్ని ప్రసాదించాడు. ఒకచోట బస్సు దిగి మేము ఇంటికి వెళ్లాలంటే.. సుమారు ఏడు కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. ఆ దారి కూడా అంతంత మాత్రామే ఉండేది. మాది ద్వీపం లాంటి ఊరూ.. ఆ ఊరికి వెళ్లాలంటే.. ఒక కాలువ, సువర్ణముఖి నదిని దాటితేగాని ఊర్లోకి వెళ్లలేం. అలాంటి దారిలో చెవులు వినిపించని మా తల్లి ఐదుగురిని మోసుకుంటూ ఆ దారిలోనే ప్రయాణించేది. అది ఎంత కష్టమో ఒక్కసారి ఆలోచించండి. అప్పుడప్పుడు ఈ విషయాలు తలుచుకుంటూ బాధపడేవాడిని. నా కంఠం బాగుందని అందరూ మెచ్చుకున్నప్పుడు ఈ మాటలు నా తల్లికి వినిపిస్తే ఎంత బాగుండేది పరమేశ్వరా అని ఎన్నిసార్లు వేడుకున్నానో లెక్కలేదు. నా జీవితంలో నా తల్లే నాకు కన్నప్ప అంటూ మోహన్ బాబు ఎమోషనల్ అయ్యాడు

## 'థగ్ లైఫ్' రివ్యూ.. కమల్ హాసన్, మణిరత్నం కాంబో ఎలా ఉందంటే.!




సినిమా పేరు: థగ్ లైఫ్ తారాగణం: కమల్‌హాసన్, శింబు, త్రిష, అభిరామి, నాజర్, జోజూ జార్జ్..దర్శకత్వం: మణిరత్నం నిర్మాతలు: కమల్‌హాసన్, మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్, ఉదయ్‌నిధిస్టాలెన్..నిర్మాణం: రాజ్‌కమల్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ విడుదల: శ్రేష్ఠ్ మూవీస్. కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'నాయకుడు' సినిమా విడుదలై 38ఏండ్లయింది. ప్రస్తుతం ఆ సినిమా ఇండియన్ క్లాసిక్స్‌లో ఒకటి. మళ్లీ మణిరత్నం, కమల్ కలయికలో 'థగ్‌లైఫ్' పేరుతో సినిమా వస్తున్నది అనే వార్త వచ్చిన నాటినుంచి, ఆ సినిమా కోసం సగటు ప్రేక్షకుడు సైతం ఆతృతగా ఎదురుచూస్తూనేవున్నాడు. ఎట్టకేలకు ఆ ఎదురు చూపులకు తెరదించుతూ గురువారం 'థగ్‌లైఫ్' థియేటర్లో విడుదలైంది. మణిరత్నం, కమల్‌లతో పాటు శింబు, త్రిష, నాజర్, జోజూ జార్జ్.. లాంటి ఉద్దండులు తోడవ్వడం.. ఏ.ఆర్.రెహమాన్ సంగీతం, రవి కె.చంద్రన్ సినిమాటోగ్రఫీ.. ఇవన్నీ సినిమాపై అంచనాలు ఆకాశంలో కూర్చోబెట్టాయి. మరి అందరి అంచనాలనూ 'థగ్ లైఫ్' అందుకున్నదో లేదో తెలుసుకోవాలంటే ముందు కథలోకి వెళ్లాలి. కథజి రంగరాయ శక్తివేల్(కమల్‌హాసన్) ఢిల్లీలో పేరుమోసిన గ్యాంగ్‌స్టర్. ఓ కాల్పుల్లో అమర్(శింబు) తండ్రి మరణానికి పరోక్షంగా కారకుడవుతాడు రంగరాయ శక్తివేల్. అంతేకాదు, పసివాడైన అమర్‌ని అడ్డు పెట్టుకొనే ఆ కాల్పుల నుంచి బయట పడతాడు. తాము అమర్‌కి చేసిన అపకారం, అమర్ వల్ల తనకు జరిగిన ఉపకారం, జాలి, పాపభీతి.. ఇవన్నీ పనిచేయడంతో.. అమర్‌ని తీసుకెళ్లి కన్నబిడ్డలా తానే పెంచుతాడు. తప్పిపోయిన తన చెల్లిని వెతికి తీసుకొస్తానని మాట కూడా అమర్‌కి ఇస్తాడు. అలాగే కొనేళ్లు గడిచిపోతాయి. అమర్ పెద్దవాడవుతాడు. తాను కూడా రంగరాయ శక్తివేల్ గ్యాంగ్‌లో ఒకడిగా అవతరిస్తాడు. తన వారసుడు అమరేనంటూ రంగరాయ శక్తివేల్ ప్రకటించడంతో గ్యాంగ్‌లో స్పర్ధలు మొదలవుతాయి. చివరకు రంగరాయ శక్తివేల్ ఆధిపత్యాన్ని కూడా అంగీకరించలేని స్థాయికి గ్రూప్ సభ్యులు చేరతారు. అమర్ మనసును పాడుచేసి, తన తండ్రి మరణానికి రంగరాయ శక్తివేలే కారకుడని అతని తెలియజెప్పి, అందరూ ఓ గ్రూప్‌గా మారి రంగరాయ శక్తివేల్‌ని హత్య చేయడానికి పూనుకుంటారు. అతన్ని కాల్చి లోయలో పడేస్తారు. ఆ తర్వాత ఏమైంది? రంగరాయ శక్తివేల్ మళ్లీ బతికాడా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ. విశ్లేషణజి గ్యాంగ్‌స్టర్ కథల్లో ఆధిపత్యపోరు. తద్వారా ఎదురయ్యే పరిణామాలపై కథలు చాలానే వచ్చాయి. కథ పాతదైనా దానికి మణిరత్నం మార్క్ మేకింగ్ తోడైతే ఆడియన్స్‌కి వచ్చే కిక్కే వేరు కదా. అదే ఆశించి 'థగ్ లైఫ్' కోసం అంతా ఎదురు చూశారు. ఈ సినిమా విషయంలో సింపుల్‌గా ఒక్క విషయం మాత్రమే చెప్పగలం. పాత కథను ఫస్ట్ హాఫ్ వరకు ఆసక్తికరంగానే నడిపించారు మణిరత్నం. సెకండాఫ్‌కి వచ్చేసరికి కాస్తంత తడబాటు పడ్డారేమో అనిపిస్తుంది. మణిరత్నం స్థాయి మేకింగ్ కనిపించదు. ఏదేమైనా మణిరత్నం లాంటి గొప్ప దర్శకుడు తెరకెక్కించిన చిత్రంలో లోటుపాటుల గురించి విశ్లేషించడం సాహసమే అవుతుంది. అందుకే.. వాటి జోలికి పోదలచుకోలేదు. మంచి గురించి మాట్లాడుకుంటే, స్వతహాగా మణిరత్నం సినిమాల్లో కనిపించే విభిన్నమైన మేకింగ్, మేజిక్, అలాగే నటీనటుల వైవిధ్యమైన నటన(మణిరత్నం సినిమ్లాలో మాత్రమే కనిపించే) ఈ సినిమాలోనూ కనిపిస్తుంది. మణిరత్నం సినిమాలను ప్రేమించే వారు 'థగ్ లైఫ్'ని కూడా ఎంజాయ్ చేస్తారు. ఎవరెవరు ఎలా చేశారు? కమల్‌హాసన్ అభినయం గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పటిలాగే ఆయన పాత్రను అనితరసాధ్యంగా అభినయించారు. ఇక ఆ పాత్రను ఆ స్థాయిలో ఎవరూ చేయలేనంత గొప్పగా చేశారు. ఇందులో ఆయన పోషించిన 'రంగరాయ శక్తివేల్' పాత్రలో విభిన్న కోణాలుంటాయి. అంతులేని ఎమోషన్స్ ఉంటాయి. వాటన్నింటినీ అద్భుతంగా పండించారు కమల్. ఓ విధంగా ఈ సినిమా వన్‌మ్యాన్ షో. ఆయన అభినయం చుట్టూ సినిమా నడిచింది. ఆయన ధాటికి మిగతా ఆర్టిస్టులు ఎవరూ కూడా కనిపించలేదనే చెప్పాలి. అభిరామి, కమల్ అలాగే త్రిష, కమల్ కాంబినేషన్ సీన్స్ యూత్‌నే కాదు, సగటు ప్రేక్షకుడ్ని కూడా ఆకట్టుకుంటాయి. శింబు, నాజర్, జోజూ జార్జ్ లాంటి వాళ్లు పరిధి మేర తమ పాత్రలను రక్తి కట్టించారు. సాంకేతికంగామణిరత్నం కథ విషయంలో కాస్త జాగ్రత్త పడితే బావుండేదో అనిపించింది. కథ సరైనదైతే ఈ సినిమా నెక్స్ట్ లెవల్లో ఉండేది. ఇక మణిరత్నం టేకింగ్ గురించి చెప్పేదేముంది? సినిమాను ఆయన మలిచిన తీరును బట్టి, ఇప్పటికీ ఆయనలో దర్శకత్వ ప్రౌఢీ ఏ మాత్రం సన్నగిల్లలేదని చెప్పక తప్పదు. సరైన కథ కుదిరితే మళ్లీ మణిరత్నం మార్క్ మ్యాజిక్ పక్కా అని ఈ సినిమా చెబుతున్నది. ఇక ఏఆర్ రెహ్మాన్ నేపథ్య సంగీతం బావుంది. 'విశ్వ నాయక.. విహిత వీరా..' సాంగ్ బావుంది. మిగతా పాటలు అంత వినబుల్‌గా లేవ్. ఈ సినిమాలో కమల్‌హాసన్, మణిరత్నం తర్వాత చెప్పుకోవాల్సింది కెమెరా గురించి. రవి కె.చంద్రన్ కెమెరా వర్క్ వండర్. ప్రతి ఫ్రేమ్ పెయింటింగ్‌లా అనిపించింది. ఎడిటింగ్ విషయంలో ఇంకాస్త జాగ్రత్త పడితే బావుండేది. మొత్తంగా సినిమాను నేర్చుకోవాలనుకునేవారికి కచ్చితంగా 'థగ్ లైఫ్' సినిమా ఓ పాఠమే. కానీ కేవలం వినోదం కోసమే థియేటర్లకు వచ్చేవారిని మాత్రం ఈ సినిమా ఎంతమేరకు అలరిస్తుందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే బలాలు కమల్‌హాసన్ నటన, కెమెరా, నేపథ్య సంగీతం..బలహీనతలు కథ, కథనం, పాటలు..రేటింగ్ : 2.75/5

# ఆమిర్ ఖాన్‌తో లోకేష్ కనగరాజ్‌మూవీ.. కన్ఫర్మ్ చేసిన మిస్టర్ ఫర్‌ఫెక్ట్



బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్, కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు గత ఏడాది నుంచి వార్తలు వైరలవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు మిస్టర్ ఫర్‌ఫెక్ట్. భవిష్యత్‌లో లోకేష్‌తో సినిమా ఉండబోతుందని కన్ఫర్మ్ చేశాడు. ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్.. లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయబోతున్నట్లు అధికారికంగా ధృవీకరించారు. ఇది ఒక భారీ యాక్షన్ సినిమా అని, 2026లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. 'సితారే జమీన్ పర్' సినిమా విడుదలైన తర్వాత లోకేష్ కనగరాజ్ సినిమానే తన తొలి ప్రాజెక్ట్ అని ఆమిర్ ఖాన్ క్లారిటీ ఇచ్చాడు. మరోవైపు పీకే సినిమాకు సీక్వెల్ ఉంటుందని వస్తున్న వార్తలను ఆమిర్ ఖండించారు. లోకేష్ కనగరాజ్ సినిమా అనంతరం రాజ్ కుమార్ హిరానీ దర్శకత్వంలో దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ చేయబోతున్నట్లు ఆమిర్ వెల్లడించారు. అలాగే తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'మహాభారతం' పై కూడా పనిచేస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా, 'దిల్ చాహతా హై', '3 ఇడియట్స్', 'సర్ఫరోష్' వంటి విజయవంతమైన చిత్రాలకు సీక్వెల్స్ చేసే ఆలోచనలు కూడా ఉన్నాయని ఆమిర్ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. లోకేష్ కనగరాజ్ విషయానికొస్తే, 'ఖైదీ', 'మాస్టర్', 'విక్రమ్', 'లియో' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తమిళంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్నారు. యాక్షన్ సినిమాలను తీయడంలో లోకేష్‌కి మంచి పట్టు ఉంది. ఆయన సినిమాలలోని కొత్తదనం, కథ చెప్పే విధానం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటాయి. అయితే బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ తో కలిసి లోకేష్ కనగరాజ్ ఒక సూపర్ హీరో సినిమా చేస్తుండటంతో ఎలా ఉండబోతుందని మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## అజిత్ గ్యారేజీలోని మెక్‌లారెన్ సెన్నా.. హైపర్ కారు కొన్న ఫిల్మ్ స్టార్



చెన్నై : తమిళ ఫిల్మ్ స్టార్ అజిత్ కుమార్. గ్యారేజీలోకి ఇప్పుడు కొత్త కారు వచ్చేసింది. స్పోర్ట్స్ బ్రాండ్ మెక్‌లారెన్ సెన్నా హైపర్ కారును కొన్నాడతను. లెజండరీ ఎఫ్1 డ్రైవర్ ఆర్టన్ సెన్నా పేరు మీదు ఈ కొత్త వేరియంట్ రిలీజ్ చేశారు. స్వయంగా రేస్ డ్రైవర్ అయిన అజిత్‌కు.. ఎఫ్1 డ్రైవర్ సెన్నాను ఆదర్శంగా తీసుకుంటాడు. మెక్‌లారెన్ కారుపై ఆర్టన్ సెన్నా ఆటోగ్రాఫ్ కూడా ఉంది. మెక్‌లారెన్ సెన్నా కారు డెలివరీకి చెందిన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేశాడు అజిత్. ఆ ఇన్‌స్టా వీడియోను అభిమానులు తెగ లైక్ చేస్తున్నారు. ట్రాక్‌పై దూసుకెళ్లేందుకు రెడీగా ఉన్న ఆ సూపర్ కారును చూసి నటుడు అజిత్ స్టన్ అయ్యాడు. బటర్‌ఫ్లై డోర్స్‌తో ఆ కారు ఫుల్ అట్రాక్ట్‌చేస్తున్నది. ప్రతి కోణంలో కారును పరిశీలనగా చూసిన అజిత్.. ఆ తర్వాత డ్రైవ్ కోసం ఫ్రెండ్స్‌ను పిలిచాడు. మెక్‌లారెన్ కంపెనీ సెన్నా వర్షన్ కేవలం 500 కార్లను మాత్రమే తయారు చేసింది. ఇక సెన్నా జీటీఆర్ వర్షన్ కేవలం 75 కార్లు మాత్రమే ఉన్నాయి. సెన్నా ఎల్ఎం వర్షకు చెందిన 35 కార్లు మాత్రమే ప్రస్తుతం వాడకంలో ఉన్నాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861